https://epaper.dksaardyamlochaatimpu.com

E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737

డీకే సారధ్యంలో చాటింపు

తెలంగాణ దిన పత్రిక

హైదరాబాద్ సంపుటి : 18 సంచిక : 8 ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ శుక్రవారం,అక్టోబర్,2, 2026 పేజీలు : 8 వెల : రూ.1/-



నిన్ను చూసి భారత్ గర్విస్తోంది'..

స్మిత్ మచ్చార్‌కు ప్రధాని మోడీ ప్రశంసలు



న్యూఢిల్లీ,అక్టోబర్,01:దుబాయ్ నుంచి టెల్ అవీవ్‌కు బయలుదేరిన ఫ్లైదుబాయ్ విమానంలో ఊహించని విపత్తు విరుచుకుపడింది. విమానం గాల్లో ఉండగానే కాక్‌పిట్‌లో పైలట్ల మధ్య తీవ్రమైన ఘర్షణ జరిగింది. ఊహించని ఈ దాడిలో తీవ్రంగా గాయపడినప్పటికీ, భారతీయ పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చార్ అత్యంత సాహసోపేతంగా వ్యవహరించి వందలాది మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడారు. ఆయన ధైర్యసాహసాలను అభినందిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ప్రశంసల జల్లు కురిపించారు. కెప్టెన్ స్మిత్ ప్రదర్శించిన ధైర్యాన్ని కొనియాడిన మోడీ, ఆయనను నిజమైన హీరోగా అభివర్ణించారు. ప్రాణాపాయ స్థితిలో కూడా వెనుకాడకుండా ఇతరుల ప్రాణాలను కాపాడాలనే ఆయన నిశ్చయం అద్భుతమని, స్మిత్ చేసిన సాహసమే పెద్ద ప్రమాదాన్ని తప్పించి వందలాది మంది ప్రాణాలను నిలిపిందని కొనియాడారు. స్మిత్ త్వరగా కోలుకుని పరిపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ, ఆయనను చూసి భారత్ ఎంతో గర్విస్తోందని ప్రధాని పేర్కొన్నారు. ఫ్లైదుబాయ్‌కి చెందిన ఎఫ్‌జెడ్ 1073 (FZ1073) విమానం దుబాయ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నుంచి ఇజ్రాయెల్‌లోని బెన్ గురియన్ ఎయిర్‌పోర్ట్‌కు బయలుదేరింది. అయితే విమానం ప్రయాణంలో ఉండగా కాక్‌పిట్‌లో పైలట్ల మధ్య అనూహ్యంగా గొడవ మొదలైంది. ఒక పైలట్ చేతిలో కత్తి ఉందని ఇజ్రాయెల్ అధికారి ఒకరు తెలిపగా, కో-పైలటే కెప్టెన్‌పై కత్తితో దాడి చేశాడని, ఆ వెంటనే క్యాబిన్ సిబ్బంది కాక్‌పిట్‌లోకి ప్రవేశించారని రాయిటర్స్ పేర్కొంది. ఒక పైలట్ మరొకరిపై దాడి చేసి విమానాన్ని కూల్చేసేందుకు ప్రయత్నించినట్లు ఆధారాలు ఉన్నాయని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కూడా వెల్లడించారుఫ్లైట్ ట్రాకింగ్ డేటా ప్రకారం.. దుబాయ్ నుంచి బయలుదేరిన రెండున్నర గంటల తర్వాత విమానం నుంచి ఎమర్జెన్సీ అలర్ట్ వచ్చింది. కేవలం ఒక్క నిమిషంలోనే విమానం 33,000 అడుగుల ఎత్తు నుంచి ఏకంగా 17,000 అడుగుల కిందకు పడిపోతూ, జోర్డాన్ సరిహద్దు వద్ద అటు ఇటుగా విచిత్రమైన మలుపులు తిరిగింది.

ఈసీ కార్యాలయాన్ని తగలబెడతాం..

దానం నాగేందర్ వివాదాస్పద వ్యాఖ్యలు

-బీజేపీతో ఈసీ కుమ్మక్కు.. 'ఓట్ చోరీ' ఆరోపణలు-తక్షణమే పునరుద్ధరించాలి..



హైదరాబాద్,అక్టోబర్,01: నగరంలో ఓట్ల తొలగింపు వ్యవహారం తీవ్ర రాజకీయ దుమారం రేపుతోంది. ఈ అంశంపై మాజీ మంత్రి దానం నాగేందర్ ఎన్నికల కమిషన్‌పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎన్నికల కమిషన్‌తన వైఖరి మార్చుకోకపోతే ఈసీ కార్యాలయంతో పాటు హైదరాబాద్ నగరాన్ని తగలబెడతామని ఆయన తీవ్రమైన హెచ్చరికలు చేశారు. హిమాయత్ నగర్ డివిజన్‌లో సీసీ రోడ్ల పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ అధికారులు బీజేపీతో కుమ్మక్కై, వారికి అనుబంధంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. కేవలం హిమాయత్ నగర్ డివిజన్‌లోనే దాదాపు 20 వేల వరకు ఓట్లను ఏకపక్షంగా తొలగించారని మండిపడ్డారు. ఢిల్లీ కేంద్రంగా బీజేపీ నాయకులు వ్యవస్థీకృతమైన 'ఓట్ చోరీ'కి పాల్పడుతున్నారని విమర్శించారు. ఎన్నికల కమిషన్ తక్షణమే స్పందించి, తొలగించిన ఓట్లను యథావిధిగా పునరుద్ధరించాలని దానం నాగేందర్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ నిరసనలు, పోరాటాలు మరింత ఉధృతంగా ఉంటాయని, ప్రభుత్వానికి, ఈసీకి వ్యతిరేకంగా తీవ్ర ఆందోళనలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఖైరతాబాద్ ఉప ఎన్నిక నోటిఫికేషన్ ఆపండి

పీజేఆర్ కూతురు పిటిషన్



ఖైరతాబాద్: ఖైరతాబాద్ ఉప ఎన్నిక నోటిఫికేషన్ జారీ చేయకుండా ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకురాలు, పీజేఆర్ కుమార్తె విజయారెడ్డి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఈ పిటిషన్‌పై అత్యవసర విచారణ జరపాలంటూ ఆమె దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. దీంతో, పిటిషన్ తదుపరి విచారణ ఎప్పుడు జరుగుతుంది? అనేది ఆసక్తికరంగా మారింది. అయితే, 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా విజయారెడ్డి పోటీ చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా దానం నాగేందర్ బరిలో నిలిచారు. ఎన్నికల్లో దానం నాగేందర్ విజయం సాధించారు. ఈ నేపథ్యంలో దానం నాగేందర్ ఎన్నికను సవాల్ చేస్తూ విజయారెడ్డి 2024లోనే హైకోర్టులో ఎలక్షన్ పిటిషన్ దాఖలు చేశారు. దానం నాగేందర్ ఎన్నికల అఫిడవిట్‌లో ఫారం-26కు సంబంధించిన వివరాలు పూర్తిగా పేర్కొనలేదని, అందువల్ల ఆయన ఎన్నిక చెల్లదని పేర్కొంటూ ఆమె ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఈ ఎలక్షన్ పిటిషన్ ప్రస్తుతం హైకోర్టులో పెండింగ్‌లో ఉంది. దీనిపై తుది తీర్పు వెలువడే వరకు ఖైరతాబాద్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక నోటిఫికేషన్ జారీ చేయకుండా ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని తాజాగా విజయారెడ్డి కోరారు. ఎలక్షన్ పిటిషన్ తేలకముందే ఉప ఎన్నిక నిర్వహిస్తే తదుపరి న్యాయపరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్న అభిప్రాయంతోనే నోటిఫికేషన్‌ను నిలిపివేయాలని ఆమె కోర్టును ఆశ్రయించినట్లు తెలుస్తోంది. ఈ పిటిషన్‌పై అత్యవసరంగా విచారణ చేపట్టాలని చీఫ్ జస్టిస్ ఎదుట లంచ్ మోషన్ పిటిషన్ కూడా విజయారెడ్డి దాఖలు చేశారు. అయితే హైకోర్టు అత్యవసర విచారణకు నిరాకరించింది. దీంతో ఖైరతాబాద్ ఉప ఎన్నిక నోటిఫికేషన్‌పై విజయారెడ్డి దాఖలు చేసిన పిటిషన్ తదుపరి విచారణ ఎప్పుడు జరుగుతుంది? కోర్టు ఎలాంటి ఆదేశాలు ఇస్తుంది? అన్నది ఆసక్తికరంగా మారింది.

స్మిత్ మచ్చర్ నిజమైన హీరో .. ట్రంప్ ప్రశంసలు



ఇజ్రాయెల్ వెళుతున్న ఫ్లై దుబాయ్ విమానంలో పైలట్ స్మిత్ మచ్చర్ పై కోపైలట్ కత్తితో దాడి చేసిన ఘటన కలకలం రేపిన సంగతి తెలిసిందే. శరీరంపై విచక్షణారహితంగా కోపైలట్ దాడి చేస్తున్నా మచ్చర్ ఫ్లైట్‌ను సేఫ్‌గా ల్యాండ్ చేసి ధైర్యంతో 174మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడాడు. దీంతో మచ్చర్ పై ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇప్పటికే ప్రధాని మోడీ, ఇజ్రాయెల్ ప్రధాని నేతన్యాహు ప్రశంసలు కురిపించగా తాజాగా ట్రంప్ సైతం సపందించారు. ధైర్యవంతుడైన మచ్చర్ పై ఉగ్రవాది దాడి చేశాడని, ఆయన పరిస్థితి విషమంగా ఉందన్నారు. అయినప్పటికీ అద్భుతమైన సమయస్ఫూర్తితో వ్యవహరించి ఒకరకంగా హీరోగా నిలిచారని అన్నారు. పైలట్ పై దాడికి గల కారణం తెలుసుకునేందుకు దర్యాప్తు జరుగుతుందని చెప్పారు.

ఏపీ స్థానిక ఎన్నికలపై హైకోర్టు కీలక తీర్పు..

34% బీసీ రిజర్వేషన్లు రద్దు!

- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34% రిజర్వేషన్లు కల్పించే జీవోల రద్దు

- మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదని హైకోర్టు స్పష్టీకరణ

- ఆరు వారాల్లోగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వానికి ఆదేశం

- వార్డుల పునర్విభజన, ఇతర అంశాలపై దాఖలైన పిటిషన్లను కొట్టివేసిన ధర్మాసనం



అమరావతి,అక్టోబర్,01:ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న ఉత్కంఠకు తెరదించుతూ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలు 104, 1065లను రద్దు చేసింది. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదన్న సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఈ జీవోలు ఉల్లంఘిస్తున్నాయని స్పష్టం చేసింది. ఆరు వారాల్లోగా ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఎన్నికల సంఘాన్ని ఆదేశిస్తూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌లతో కూడిన ధర్మాసనం తీర్పు ఇచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారు, వార్డుల పునర్విభజన, ఎన్నికల వాయిదా తదితర అంశాలపై దాఖలైన పలు పిటిషన్లపై హైకోర్టు విచారణ చేపట్టింది. బీసీలకు 34% రిజర్వేషన్లు కల్పించడం వల్ల మొత్తం రిజర్వేషన్ల కోటా 50 శాతాన్ని దాటుతోందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని పిటిషనర్లు వాదించారు. ఈ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం, రిజర్వేషన్లు 50 శాతం లోపే ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తూ సదరు జీవోలను కొట్టివేసింది. అదే సమయంలో ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమం చేసింది. వార్డుల పునర్విభజన ప్రక్రియలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. 'సర్' ప్రక్రియ పూర్తయ్యాకే ఎన్నికలు జరపాలంటూ వైసీపీ దాఖలు చేసిన పిటిషన్‌తో పాటు, బీసీ జనాభా గణన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ దాఖలైన వ్యాజ్యాలను కూడా కోర్టు కొట్టివేసింది. గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారుల నియామకాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను సైతం తోసిపుచ్చింది. మొత్తం మీద ఎన్నికల ప్రక్రియను నిలిపివేయడానికి హైకోర్టు నిరాకరించింది. కేవలం రిజర్వేషన్ల శాతాన్ని మాత్రమే సమీక్షించాలని స్పష్టం చేసింది. ఈ తీర్పుతో స్థానిక పోరుకు అడ్డంకులు తొలగిపోయాయి. అయితే, ఇప్పుడు ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో ఎలా ముందుకు వెళుతుంది? కోర్టు నిర్దేశించిన 50 శాతం పరిమితికి లోబడి కొత్త ఫార్ములాను ఎలా రూపొందిస్తుంది? అనేది ఆసక్తికరంగా మారింది. కోర్టు ఆదేశాల మేరకు ఆరు వారాల్లో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉండటంతో ప్రభుత్వం, ఎన్నికల సంఘంపై ఒత్తిడి పెరిగింది.

అదనపు కట్నం వేధింపులతో వివాహిత మృతి



హైదరాబాద్, అక్టోబర్ 1: యూసుఫ్‌గూడలో విషాద ఘటన చోటుచేసుకుంది. అదనపు కట్నం వేధింపులు తట్టుకోలేక కవిత అనే వివాహిత తృహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందింది. గజ్వేల్‌కు చెందిన పి.కవితకు 2014లో యూసుఫ్‌గూడకు చెందిన శ్రీనివాస్‌తో వివాహం జరిగింది. పెళ్లి సమయంలో కవిత కుటుంబ సభ్యులు రూ.20 లక్షల కట్నం ఇచ్చినట్లు సమాచారం. అయితే పెళ్లైన కొద్ది రోజులకే అదనపు కట్నం కోసం భర్త శ్రీనివాస్, ఆయన కుటుంబ సభ్యులు కవితను వేధించినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.



జర్నలిస్టుల హక్కుల కోసం నిరసనలు
'డిమాండ్ల దినోత్సవం' విజయవంతం చేయాలి




హన్మకొండ అర్బన్: జర్నలిస్టుల హక్కులు, భద్రత, సామాజిక, ఆర్థిక సంక్షేమం కోసం ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ పిలుపు మేరకు అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించే 'డిమాండ్ల దినోత్సవం'ను విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే--ఐజేయూ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి, ప్రధాన కార్యదర్శి ఊటుకూరు సాయిరాం కోరారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాల్లో గాంధీ విగ్రహాల వద్ద జర్నలిస్టులు నిరసన కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం కలెక్టర్లు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందజేయాలని పిలుపునిచ్చారు. హన్మకొండ జిల్లా కేంద్రంలో జరిగే కార్యక్రమంలో జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మీడియా రంగంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక జాతీయ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు, జర్నలిస్టేతర మీడియా సిబ్బందికి ప్రస్తుత జీవన వ్యయానికి అనుగుణంగా వేతనాలు కల్పించేందుకు కొత్త వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని, ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇచ్చి నగదు రహిత వైద్య చికిత్స సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అక్రిడిటేషన్, గుర్తింపు కార్డులు, విధి నిర్వహణకు అవసరమైన సౌకర్యాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో హౌసింగ్ వెల్ఫేర్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ వల్ల వెంకటరమణ, టీ యూ డబ్ల్యూజే ఉపాధ్యక్షుడు మధు, నేషనల్ కౌన్సిల్ సభ్యులు పి.వి. మదన్ మోహన్, తోట సుధాకర్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ కంకణాల సంతోష్, వేణుమాధవ్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారం సదయ్య , బొల్ల అమర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను అనునిత్యం చైతన్య పరుస్తున్న నిజామాబాద్ పోలీస్ కళాబృందం
జనవరి నుండి సెప్టెంబర్ వరకు 106 అవగాహన కార్యక్రమాల నిర్వాహణ నిజామాబాద్ పోలీస్ కమిషనర్ వెల్లడి




నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 01 (డీకే చాటింపు): నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ డివిజన్ పోలీస్ స్టేషన్ల పరిధిలలో గల గ్రామాలకు పోలీస్ కళాబృందం వెళ్లి ప్రజలను చైతన్య పర్చడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, తెలియజేశారు.పోలీస్ సిబ్బంది ఒక కళాబృందము గా ఏర్పడి ప్రతీ పల్లెలో తీవ్రతరమైన సైబర్ నేరాలు, డ్రగ్స్ వినియోగం, మహిళల రక్షణ , ముధనమ్మకాల పై అవగాహన కల్పిస్తూ , ప్రజలను కొంత మంది స్వార్థ పరులు వారి యొక్క బలహీనతను సొమ్ము చేసు కుంటునారన్న సమాచారం మేరకు ప్రజల మనస్సులో ఇంకా పటిష్టశేగా ఉండటాన్ని దృష్టిలో పెట్టుకుని నిజామాబాద్ జిల్లా పోలీస్ శాఖ కళాబృందం వినూత్న ప్రచార పద్ధతులను చేపట్టింది. పలెల్లల్లో , పట్టణాల్లో సాగుతున్న ఈ కార్యక్రమాల్లో కళా బృందం పాటల నాటకాల రూపంలో ప్రజలను అలరిస్తూనే , మోసపూరిత మానసిక దోపిడి నుంచి వారిని కాపాడే సందేశశే ఇస్తుందన్నారు ఈ పోలీస్ కళాబృందం యొక్క ముఖ్య ఉద్దేశ్యం సమాజంలో తప్పులు,నేరాలు జరుగకుండా ముందస్తుగా ప్రజలలో పాటలు మరియు నాటకాల రూపంలో చైతన్యం కలిగించడం ,కల్తీ కల్లు వద్దు జీవితం నాశనం చేసుకోవద్దు రోడ్డు భద్రతపై ముఖ్యంగా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని, రోడ్డు ప్రమాదాలకు ముఖ్య కారణం హెల్మేటు పెట్టు కోకపోవడం, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం. అతి వేగంగా వెల్లడం, మద్యం సేవించి వాహనం నడపటం, రాంగ్ రూట్లో వెల్లడం,ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబందనలు ప్రతీ ఒక్కరు పాటించాలని రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని, ప్రతీ ఒక్కరి ప్రధాన కర్తవ్యంఅన్నారు. మహిళల రక్షణ కోసం ప్రస్తుతం కొత్త చట్టాలపై మహిళలకు అవగాహన, వారి రక్షణే ప్రధాన ధ్యేయం మహిళలు ఏవైనా అసౌకర్యానికి గురైనప్పుడు షీ టీమ్ నెంబర్ 87126-59795 లేదా డయల్ 112 కు కాల్ చేసి సద్వినియోగం చేసుకోవాలని, మొబైల్ ఫోన్ పోగొట్టుకు న్నప్పుడు: CEIR పోర్టల్ ద్వారా ఫోన్ రికవరీ చేయించుకోవచ్చు,అత్యవసర పరిస్థితుల్లో ఎమర్జెన్సీ సేవల కోసం డయల్ 112 ఉపయోగించుకోవాలని, ఆన్లైన్ మోసాల పై హెచ్చరిక సైబర్ మోసాల నుండి రక్షణ కోసం అప్రమత్తంగాఉండండి. ఏదైనా మోసానికి గురైతే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు ఫోన్ చేయాలని, మాదక ద్రవ్యాల వినియోగం నేరం చట్టపరమైన శిక్షకు లోనవుతారు. యువత మాదక ద్రవ్యాల నుంచి దూరంగా ఉండాలి. మాదక ద్రవ్యాల సంబంధించిన సమాచారం తెలిసినట్లయితే 1908 కు అందించగలరు. యువత చెడు దారుల్లో వెల్లకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు,ప్రతీ గ్రామంలో సి.సి కెమెరాల ఏర్పాటు వాటి సంరక్షణ, చైన్ స్నాచర్ల గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు మొదలగు వాటిపై పాటలతో, నాటకాలతో, మాటలతో ప్రజలకు అర్థం అయ్యే విధంగా అవగాహణ కల్పించడం జరుగుతుంది. నిజామాబాద్ పోలీస్ కళా బృందం వారు జనవరి 2026 నుండి సెప్టెంబర్ 2026 వరకు 106 కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అని వివరించారు.

జిల్లా నిరుద్యోగ యువతకు
పోలీస్ శాఖ తీపి కబురు..!
-పోలీస్ ఉద్యోగాలకు కోసం సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు ప్రత్యేక శిక్షణ... -జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్... -నారాయణపేట జిల్లాలోని నిరుద్యోగ యువతకు శుభవార్త ప్రకటించిన జిల్లా పోలీస్ బాస్... -పోలీస్ ఉద్యోగ సాధనకు ఉచిత ప్రత్యేక శిక్షణ... -క్యూఆర్ కోడ్,గూగుల్ లింక్ ద్వారా పేర్ల నమోదుకు చివరి తేదీ ఈనెల 8... -ఈనెల11న నారాయణపేటలో ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహణ... -ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్ ప్రముఖ కోచింగ్ సంస్థల నుంచి స్టడీ మెటీరియల్ పంపిణీ...





నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట జిల్లాలోని నిరుద్యోగ యువతకు జిల్లా పోలీస్ శాఖ శుభవార్త ప్రకటించింది.పోలీస్ కానిస్టేబుల్,ఎస్సై ఉద్యోగాల ప్రవేశ పరీక్షలకు సిద్ధం చేసేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. క్యూఆర్ కోడ్,గూగుల్ లింక్ ద్వారా పేర్ల నమోదుకు చివరి తేదీ ఈనెల 8.ఈనెల11న నారాయణపేటలో ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహణ.ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్ ప్రముఖ కోచింగ్ సంస్థల నుంచి స్టడీ మెటీరియల్ పంపిణీ చేయనున్నట్లుజిల్లా ఎస్పీ డాక్టర్ జి.వినీత్ తెలిపారు.గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ ఎందుకు సంబంధించిన పలు వివరాలను వెల్లడించారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఉన్న బీద,మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రతిభావంతులైన యువతకు నాణ్యమైన శిక్షణ,సరైన మార్గదర్శకత్వం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు.ఈనెల11న చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో ఎంట్రన్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచిన అభ్యర్థులను ఎంపిక చేసి వారికి పోలీస్ ఉద్యోగాల సాధనకు అవసరమైన ప్రత్యేక శిక్షణ అందిస్తామని చెప్పారు.

ప్రత్యేక శిక్షణలో భాగంగా

ఎంపికైన అభ్యర్థులకు కింది అంశాల్లో ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు ఎస్పీ తెలిపారు.పోలీస్ ఉద్యోగాల ఫిజికల్ ఫిట్నెస్ టెస్ట్‌కు ప్రత్యేక శిక్షణ.రాత పరీక్షకు ప్రత్యేక కోచింగ్.పర్సనాలిటీ డెవలప్‌మెంట్ తరగతులు. పోటీ పరీక్షలకు అవసరమైన మార్గదర్శకత్వం.పరీక్షల విధానం,సిలబస్‌పై అవగాహన.మాక్ టెస్టులు, ప్రాక్టీస్ సెషన్లు.అభ్యర్థుల సామర్థ్యాన్ని పెంపొందించే విధంగా ప్రత్యేక శిక్షణ. ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్‌లో ప్రముఖ కోచింగ్ సంస్థల నుంచి అవసరమైన స్టడీ మెటీరియల్‌ను అందించనున్నట్లు ఎస్పీ తెలిపారు.

క్యూఆర్ కోడ్,గూగుల్ లింక్ ద్వారా నమోదు చేసుకోవాలి

ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో పాల్గొనాలనుకునే యువత ముందుగా క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి లేదా అందుబాటులో ఉన్న గూగుల్ లింక్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని,క్యూఆర్ కోడ్ చివరి తేదీ ఈనెల 8న క్లోజ్ చేయడం జరుగుతుందని ఎస్పీ సూచించారు.

అభ్యర్థులు తమ బయోడేటా,విద్యార్హతలు తదితర వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు.

పోలీస్ ఉద్యోగమే లక్ష్యంగా కష్టపడి సిద్ధం కావాలి

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన యువతకు సరైన మార్గదర్శకత్వం,శిక్షణ అందిస్తే వారు పోటీ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించగలరని ఎస్పీ అన్నారు.ఆర్థిక ఇబ్బందుల కారణంగా నాణ్యమైన కోచింగ్‌కు దూరమవుతున్న బీద, మధ్యతరగతి కుటుంబాల యువతకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఉన్న ప్రతి యువతి,యువకుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ పిలుపునిచ్చారు.యువత క్రమశిక్షణతో శిక్షణ పొందుతూ, నిరంతరం కష్టపడి తమ లక్ష్యాన్ని సాధించాలి.ప్రతిభ ఉన్న యువతకు అవసరమైన ప్రోత్సాహం,మార్గదర్శకత్వం అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. నారాయణపేట జిల్లా యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అత్యధిక సంఖ్యలో పోలీస్ ఉద్యోగాలు సాధించి తమ కుటుంబాలకు,జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు.ఈ సమావేశంలో డీఎస్పీలు మహేష్,నల్లపు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్.ఐ.ఆర్ నోటీసులకు ఆన్లైన్ ద్వారా ధృవీకరణ పత్రాలు అందించవచ్చు: కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి

నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 01(డీకే చాటింపు): స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లు వ్యక్తిగతంగా బీ.ఎల్.ఓలను నేరుగా కలువకుండా, ఆన్లైన్ లో ఈ-మెయిల్, వాట్సప్ ల ద్వారా కూడా సంబంధిత ధృవీకరణ పత్రాలను పంపవచ్చని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పురోగతి గురించి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించా లని సూచించారు. మ్యాపింగ్ జరగని వారికి, పేరు, ఇతర వివరాలలో వ్యత్యాసం కలిగి ఉన్న వారికి ఎస్ఐఆర్ లో భాగంగా జారీ చేసిన నోటీసులకు సంబంధించి విచారణ పక్కాగా జరపాలన్నారు. అనర్హులుగా ఉన్నట్లు నిర్ధారణ అయితే, అలాంటి వారికి స్పీకింగ్ ఆర్డర్స్ ద్వారా తెలియజేయాలని అన్నారు. ఇంకనూ ఎవరికైనా నోటీసులు జారీ కాకపోతే వెంటనే నోటీసులు అందజేయాలన్నారు. ఎస్.ఐ.ఆర్ పురోగతి గురించి ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీలకు సమాచారం అందించాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, జిల్లాలో ఇంకనూ 6106 మందికి నోటీసులు అందించాల్సి ఉందన్నారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో ఎక్కువ సంఖ్యలో 3865 నోటీసులు పెండింగ్ లో ఉన్నాయని, ఆర్మూర్ లో 1631, బోధన్ లో 16, బాన్సువాడ సెగ్మెంట్ లో 437, బాల్కొండ నియోజకవర్గంలో 157 నోటీసులు ఇంకనూ అందించాల్సి ఉందని తెలిపారు. వీరిలో అత్యధిక మంది ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళడం, ఓటరు జాబితాలో పొందుపరచిన చిరునామాలలో ఉండకపోవడం వంటి కారణాల వల్ల నోటీసులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. బీ.ఎల్.ఓలను క్షేత్రస్థాయిలో వారి ఇళ్ళకు పదేపదే పంపిస్తూ నోటీసులు అందించే ప్రయత్నం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ పురోగతి గురించి ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీలకు సమాచారం తెలియజేస్తున్నామని, ఈ.ఆర్.ఓ, ఏ.ఈ.ఆర్.ఓల కార్యాలయాల నోటీసు బోర్డులలో కూడా సమాచారాన్ని ప్రదర్శించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. కాగా, ఇప్పటికే నోటీసులు అందుకున్న ఓటర్లు బీ.ఎల్.ఓలను నేరుగా కలిసే అవకాశం లేనట్లైతే ఆన్లైన్ ద్వారా వాట్సప్, ఈ-మెయిల్ ద్వారా సంప్రదించి ధృవీకరణ పత్రాలు పంపవచ్చని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తు.చ తప్పక పాటించాలని, హియరింగ్ ను పారదర్శకంగా నిర్వహిస్తూ, నిర్ణీత గడువు లోపు ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఈ.ఆర్.ఓలను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ భుజంగరావు, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు పాల్గొన్నారు.



స్వాధ్యాయా ద్వారా మానసిక వికాసం పరివర్తన

నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 01 (డీకే చాటింపు): స్వాధ్యాయ ద్వారా మానసిక వికాసం ,పరివర్తన భక్తి భావన కలుగుతుందని జుక్కల్ కు చెందిన ఆధ్యాత్మిక వేత్త సాధ్యయాబందు బొద్దుకూరి బాబూరావు అన్నారు.నేటి యువతలో భక్తిభావన,వ్యక్తిత్వ వికాసం అవశ్యకత అవసరం అన్నారు.ప్రతిరోజు దిన చర్య లో భాగంగా సాయంకాలం, రాత్రి వేళ అరగంట చింతనిక చేయాలని సూచించారు.స్వాధ్యాయా 1940 ప్రాంతంలో పరమ పూజ్య పాండురంగ అతవలే ప్రారంభించారని ,దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా 60 దేశాలలో పాటిస్తున్నారని తెలిపారు. కోట్లాది మంది పరివర్తన చెంది ఆధ్యాత్మిక బాటలో నడుస్తున్నారని తెలిపారు.



పెరుగనున్న బంగారం ధరలు..!

ముంబై: బంగారం, వెండి ధరలు ఇంటర్నేషనల్ మార్కెట్లో మళ్లీ భారీగా పెరుగుతున్నాయి. దీంతో దేశీయంగా కూడా మళ్లీ గోల్డ్, సిల్వర్ రేట్లు ఎగబాకుతున్నాయి. గత 10 రోజుల వ్యవధిలో కేవలం ఒక్క రోజు మాత్రమే బంగారం ధర తగ్గింది. మిగతా అన్ని రోజులు భారీగా పెరుగుతూ పోయింది. ఈ క్రమంలో దాదాపు రూ. 6-7 వేల వరకు రేటు పెరిగిందని చెప్పొచ్చు. ఇంటర్నేషనల్ మార్కెట్లో ప్రస్తుతం స్పాట్ పసిడి రేటు ఔన్సుకు 4600 డాలర్ల మార్కు దాటి ట్రేడవుతోంది. సిల్వర్ ధర 69 డాలర్ల మార్కు వద్ద ఉంది. ఇక డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ ప్రస్తుతం రూ. 95.73 వద్ద కొనసాగుతోంది. దేశ రాజధాని దిల్లీలో ప్రస్తుతం 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 1,47,250 వద్ద ఉండగా, 24 క్యారెట్ల పుత్తడి ధర రూ. 1,60,630 వద్ద ఉంది. చెన్నై, ముంబై, బెంగళూరు, కోల్‌కతాల్లో 22 క్యారెట్లు,



24 క్యారెట్ల పసిడి ధర వరుసగా రూ. 147100, రూ. 160480 వద్ద ట్రేడవుతోంది.అంతర్జాతీయ మార్కెట్ ధరలకు అనుగుణంగా దేశీయంగా కూడా గోల్డ్, సిల్వర్ రేట్లు పెరుగుతున్నాయి.

లయన్స్ క్లబ్ అధ్యక్షులు
రవికుమార్ గౌడ్ ఔన్నత్యం..!
-నిరుపేద యువతి వివాహానికి లయన్స్ క్లబ్ చేయూత... -లయన్స్ క్లబ్ సేవలకు పలువురి ప్రశంశాలు...



నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట పట్టణంలోని బహర్‌పేట వీధికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన ఓ యువతి వివాహానికి నారాయణపేట పట్టణ లయన్స్ క్లబ్ అధ్యక్షులు రవికుమార్ గౌడ్ ముందుకొచ్చి తన వంతు సహాయాన్ని అందించి తమ ఔన్నత్యాన్ని చాటుకున్నారు. బహర్‌పేటకు చెందిన అబ్దుల్ ఖాదర్ మృతి చెందడంతో ఆయన కుటుంబం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది.ఆయనకు ముగ్గురు కుమార్తెలు కాగా, పెద్ద కుమార్తెకు ఇప్పటికే వివాహం జరిగింది.ప్రస్తుతం రెండో కుమార్తె వివాహం నిశ్చయమైంది.అయితే కుటుంబ ఆర్థిక పరిస్థితి కారణంగా వివాహ ఏర్పాట్లలో ఇబ్బందులు ఎదురవుతున్న విషయం బంధువుల ద్వారా లయన్స్ క్లబ్ అధ్యక్షులు రవికుమార్ గౌడ్ దృష్టికి వెళ్లింది.దీంతో అందుకు స్పందించిన లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ కుటుంబానికి అవసరమైన రూ.10 వేల విలువైన గృహోపకరణాలను గురువారం అందజేశారు.కుల మతాలకు అతీతంగా సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని రవికుమార్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు రవికుమార్ గౌడ్ ను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సలీం,జిల్లా నాయకులు పళ్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

డీకే చాటింపు
తెలంగాణ దిన పత్రిక
శుక్రవారం,అక్టోబర్,2, 2026

అరేబియా తీరాన ఆధ్యాత్మిక అజేయ దీప్తి...

అరేబియా సముద్ర అలలతో నిత్యం మ్రోగిపోతూ, భారతీయ ఆధ్యాత్మిక చైతన్యానికి శాశ్వత చిహ్నంగా నిలిచిన గుజరాత్ రాష్ట్రంలోని ప్రభాస్ పటణం సోమనాథ్ క్షేత్రం దేశ చరిత్రలో ఒక విశిష్ట స్థానాన్ని సంపాదించుకుంది. ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఆద్య జ్యోతిర్లింగంగా పూజలందుకుంటున్న సోమనాథ్ ఆలయం కేవలం భక్తి క్షేత్రం మాత్రమే కాదు; అది భారతీయుల ఆత్మగౌరవానికి, సాంస్కృతిక పునరుజ్జీవనానికి, నాగరికత సహనశక్తికి ప్రతీక. ఎన్నో విదేశీ దండయాత్రలు, దోపిడీలు, విధ్వంసాలు ఎదురైనా తిరిగి తిరిగి లేచి నిలబడిన ఈ దేవాలయం భారతదేశ చరిత్రలో "అజేయ ఆధ్యాత్మిక శక్తి"గా గుర్తింపు పొందింది. స్వాతంత్ర్యానంతరం ఈ ఆలయ పునర్నిర్మాణాన్ని దేశ తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ ప్రారంభించడం, ఇప్పుడు 75 సంవత్సరాల తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ ఆలయాన్ని సందర్శించడం మరోసారి సోమనాథ్‌ను జాతీయ చర్చాంశంగా మార్చింది.సోమనాథ్ ఆలయ చరిత్ర పురాణ కాలం నుంచి ప్రారంభమవుతుంది. చంద్రుడు తన అత్తమామ అయిన దక్ష ప్రజాపతి శాపంతో కాంతిని కోల్పోయినప్పుడు ఈ క్షేత్రంలో పరమశివుని ఆరాధించి శాప విమోచనం పొందాడని శివ పురాణం, స్కాంద పురాణం, భాగవతం వంటి గ్రంథాలు వివరిస్తున్నాయి. "సోముడు" అంటే చంద్రుడు, "నాథుడు" అంటే పరమేశ్వరుడు. అందుకే ఈ క్షేత్రానికి "సోమనాథ్" అనే పేరు వచ్చింది. హిందూ సంప్రదాయంలో ఈ క్షేత్రానికి అత్యంత పవిత్ర స్థానం ఉంది. చరిత్రకారుల అంచనాల ప్రకారం సోమనాథ్ ఆలయం తొలి నిర్మాణం ప్రాచీన భారత కాలానికే చెందుతుంది. అనంతరం మౌర్యులు, చాళుక్యులు, ప్రతిహారులు, సోలంకీ రాజులు ఆలయాన్ని విస్తరించి మహత్తర శిల్పకళా సంపదగా తీర్చిదిద్దారు. సోమనాథ్ ఆలయం చరిత్రను పరిశీలిస్తే అది విదేశీ దండయాత్రలకు ప్రతిఘటించిన భారతీయ ఆత్మగౌరవ చరిత్రగా కనిపిస్తుంది. క్రీస్తు శకం 1025లో గజనీ మహ్మద్ భారీ సైన్యంతో సోమనాథ్‌పై దాడి చేసి ఆలయాన్ని ధ్వంసం చేశాడు. చరిత్రకారుల వివరాల ప్రకారం ఆలయంలో అపారమైన బంగారం, వెండి, రత్నాలు, వజ్రాలు నిల్వ ఉండేవి. గజనీ దాదాపు వేలాది ఒంటెలపై సంపదను తరలించాడని పాత వృత్తాంతాలు పేర్కొంటాయి. అయితే ఆలయం పూర్తిగా నశించలేదు. కొద్ది కాలానికే భక్తులు, స్థానిక రాజులు మళ్లీ పునర్నిర్మాణం చేపట్టారు. తర్వాత అల్లావుద్దీన్ ఖిల్జీ సేనాధిపతులు, మొఘల్ దండయాత్రలు, చివరకు ఔరంగజేబు కాలంలో కూడా ఆలయం విధ్వంసానికి గురైంది. అయినప్పటికీ ప్రతి సారి సోమనాథ్ తిరిగి నిలిచింది. ఇదే ఈ క్షేత్ర విశిష్టత.స్వాతంత్ర్యం అనంతరం భారతదేశ రాజకీయ, సాంస్కృతిక చరిత్రలో సోమనాథ్ పునర్నిర్మాణం ఒక మహత్తర ఘట్టంగా నిలిచింది. దేశ సమైక్యతకు శిల్పిగా పేరుపొందిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ 1947లో జూనాగఢ్ సంస్థానం భారతదేశంలో విలీనం అయిన తర్వాత సోమనాథ్‌ను సందర్శించారు. అప్పటికి ఆలయం శిథిలావస్థలో ఉండేది. ఆ దృశ్యాన్ని చూసిన పటేల్ "సోమనాథ్ పునర్నిర్మాణం భారత జాతీయ ఆత్మగౌరవానికి ప్రతీక కావాలి" అని ప్రకటించారు. ప్రభుత్వ నిధులతో కాకుండా ప్రజల విరాళాలతో ఆలయాన్ని నిర్మించాలని నిర్ణయించారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, రచయిత, కేంద్ర మంత్రి కేఎం మున్షీ ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు. జామ్‌నగర్ మహారాజా దిగ్విజయ్ సింగ్ తదితరులు కూడా ఆర్థిక, పరిపాలనా సహకారం అందించారు. 1951 మే 11న సోమనాథ్ ఆలయంలో జ్యోతిర్లింగ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరిగింది. భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ స్వయంగా హాజరై ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంఘటన స్వాతంత్ర్యానంతర భారతదేశంలో అత్యంత చారిత్రక పరిణామంగా నిలిచింది. అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసినట్లు చరిత్రకారులు పేర్కొంటారు. లౌకికవాద దేశంలో రాష్ట్రపతి ఒక మతపరమైన కార్యక్రమంలో పాల్గొనడం సరికాదని ఆయన భావించినట్లు చెప్పబడింది. అయినప్పటికీ రాజేంద్ర ప్రసాద్ తన నిర్ణయాన్ని మార్చుకోలేదు. "సోమనాథ్ పునర్నిర్మాణం కేవలం దేవాలయ నిర్మాణం కాదు; విదేశీ దండయాత్రలతో దెబ్బతిన్న భారతీయ ఆత్మవిశ్వాస పునరుద్ధరణ" అని ఆయన చారిత్రక ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు అప్పటి భారతీయ సమాజంలో గొప్ప చైతన్యాన్ని కలిగించాయి.ప్రస్తుతం ఉన్న సోమనాథ్ ఆలయం చాళుక్య శైలిలో అద్భుతంగా నిర్మించబడింది. ఆలయ శిఖరం సుమారు 155 అడుగుల ఎత్తులో నిలిచి దూరం నుంచే భక్తులను ఆకర్షిస్తుంది. శిఖరంపై ప్రతిష్ఠించిన కలశం బంగారు తేజస్సుతో మెరిసిపోతుంది.



హైదరాబాద్ విద్యార్థి ప్రతిభ: ఏషియన్ గేమ్స్‌లో బ్యాట్మెంటన్ లో బ్రాంజ్ మెడల్(కాంస్య పతకం)సాధించిన తరుణ్ మానేపలి



మహేశ్వరం, అక్టోబర్ 1 (డీకే చాటింపు)హైదరాబాద్ మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్‌లోని తీగల కృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల (TKR) విద్యార్థి అంతర్జాతీయ వేదికపై భారత్ ప్రతిష్టను చాటిచెప్పారు. కళాశాలలో సి.ఎస్.సి (CSC) విభాగంలో చదువుతున్న విద్యార్థి తరుణ్ మానేపల్లి ప్రతిష్టాత్మక 2026 ఏషియన్ గేమ్స్ బ్యాడ్మింటన్ పురుషుల టీమ్ ఈవెంట్ (Menμs Team Event) లో అద్భుత ప్రదర్శన కనబరిచి బ్రాంజ్ మెడల్ (కాంస్య పతకం) కైవసం చేసుకున్నారు.ఏషియన్ గేమ్స్‌లో పతకం సాధించిన అనంతరం తరుణ్ మానేపల్లి తీగల కృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో చైర్మన్, మహేశ్వరం మాజీ శాసనసభ్యులు శ్రీ తీగల కృష్ణారెడ్డి గారిని, కళాశాల సెక్రటరీ హరినాథ్ రెడ్డి గారిని, ట్రెజరర్ అమర్నాథ్ రెడ్డి గారిని మరియు ప్రిన్సిపాల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం తరుణ్ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు: తరుణ్ మానేపల్లి ఈ సందర్భంగా తరుణ్ మాట్లాడుతూ --- "తీగల కృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో చదువుకోవడం నా అదృష్టం. చదువుతో పాటు క్రీడల్లో ముందుకు వెళ్లడానికి కళాశాల యాజమాన్యం, ముఖ్యంగా చైర్మన్ తీగల కృష్ణారెడ్డి గారు నన్ను ఎంతగానో ప్రోత్సహించారు. నా విజయంలో కళాశాల సహకారం మరపలేనిది" అని కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల చైర్మన్ శ్రీ తీగల కృష్ణారెడ్డి గారు మాట్లాడుతూ --- "మొట్టమొదటిసారిగా మన తీగల కృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థికి ఏషియన్ గేమ్స్ వంటి అంతర్జాతీయ వేదికపై పతకం రావడం ఎంతో సంతోషదాయకం. చదువుతో పాటు క్రీడలు కూడా చాలా ముఖ్యమైనవి. మన కళాశాలలో క్రీడలకు సంబంధించి అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాం. పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని మన తరుణ్ నిరూపించాడు. ఈ విజయం మన రాష్ట్రానికి మరియు తీగల కృష్ణారెడ్డి కళాశాలకు ఎంతో మంచి పేరు తీసుకువచ్చింది" అని కొనియాడారు.
ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ హరినాథ్ రెడ్డి, ట్రెజరర్ అమర్నాథ్ రెడ్డి, ప్రిన్సిపల్స్ రామస్వామి రెడ్డి మురళీకృష్ణ, రేణుక సాగర్ ,విజయ కుంచనూరి నరసింహారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ జాన్సన్ తదితరులు పాల్గొన్నారు

సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ రక్త దాతల దినోత్సవం



హైదరాబాద్, అక్టోబర్ 1, డీకే చాటింపు:-ఈ సందర్భంగా తలసేమియా చిన్నారుల కోసం రక్తదానం చేసిన బూరం ప్రకాష్ పటేల్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, స్వచ్ఛంద సేవకుడు బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా ఓబీసీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బూరం ప్రకాశ్ పటేల్ జాతీయ స్వచ్ఛంద రక్త దాతల దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ తాను గత 8 సంవత్సరాలుగా ప్రతి 4-5 నెలలకు ఒకసారి రక్తదానం చేయడం జరుగుతుందని తెలియజేశారు. అందులో భాగంగా జాతీయ స్వచ్ఛంద రక్త దాతల దినోత్సవం సందర్భంగా సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 18వ సారి తలసేమియా చిన్నారుల కోసం కామినేని హాస్పిటల్ లో బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ కామినేని బ్లడ్ సెంటర్ హెచ్ఓడి డాక్టర్ వివేకానంద్, మెడికల్ ఆఫీసర్ మాధురి సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి సురేందర్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానం అన్నారు. ఈ సందర్భంగా రక్త దాతలకు ప్రశంసాపత్రాన్ని అందజేయడం జరిగింది. సివిల్ కాంట్రాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

శాసనమండలి ఎన్నికలలో

బ్రాహ్మణులకు ప్రాతినిధ్యం కల్పించాలి

బ్రాహ్మణ సంఘ సీనియర్ నాయకులు వక్కలంక శ్రీనివాస రావు, చింతపల్లి మంగపతి రావు



హైదరాబాద్, అక్టోబర్ 1 (డీకే చాటింపు) శాసనమండలికి తిరగనున్న పట్టభద్రులను నియోజకవర్గాల ఎన్నికల్లో బ్రాహ్మణ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం కల్పించాలని సీనియర్ బ్రాహ్మణ సంఘం నాయకులు వక్కలంక శ్రీనివాసరావు, చింతపల్లి మంగపతి రావు రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు. గురువారం నాడు సరూర్ నగర్ డాక్టర్స్ కాలనీ డివిజన్ లో ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు కార్యక్రమం అవగాహన సందర్భంగా మాట్లాడారు. పెద్దల సభ అయినా శాసనమండలిలో సామాజికంగా సేవా తత్వత సులభమైనటువంటి త్యాగనిరతి ఉన్న బ్రాహ్మణ సామాజిక వర్గానికి కనీసం ఒకస్థానమైనా కేటాయించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. స్వాతంత్ర ఉద్యమంలో తరువాత కూడా సమాజా వికాసానికి మార్గదర్శకులుగా గురువులుగా ఎంతో కృషిచేసి ఎన్నో త్యాగాలకు ఊరికి ఇవాళ నామమాత్రపు రాజకీయ ప్రాధాన్యంతో బ్రాహ్మణులు ఉన్నారని, ప్రస్తుత రాజకీయాలలో ప్రాతినిధ్యం వహిస్తున్న బ్రాహ్మణుల సంఖ్యను వేళ్లపై లెక్క పెట్టుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని, అటు శాసనసభలను శాసనమండలిలోనూ ఒకరిద్దరు తప్ప బ్రాహ్మణులకు ప్రాతినిధ్యం లేదని, ప్రజా సేవకులుగా సమాజానికి ఎంతో సేవ చేసిన బ్రాహ్మణ మేధావి వర్గానికి ప్రాతినిధ్యం అవసరమని ఈ సందర్భంగా వారు పునరుద్ఘాటించారు. ప్రభుత్వం నామినేటెడ్ పదవులలోనైనా బ్రాహ్మణులకు పదవులు ఇస్తుందో లేదో వేచి చూడవలసిన పరిస్థితి ఏర్పడిందని, రాబోయే నల్లగొండ ఖమ్మం వరంగల్, అదేవిధంగా మహబూబ్నగర్ రంగారెడ్డి హైదరాబాద్ జిల్లాల పట్టభద్రులను నియోజకవర్గాలలో అన్ని పార్టీలు కనీసం ఒక స్థానాన్ని అయినా బ్రాహ్మణ సామాజిక వర్గానికి కేటాయించాల్సిన అవసరం ఉన్నదని బ్రాహ్మణుల ప్రాతినిధ్యాన్ని ప్రజలందరూ కోరుకుంటున్నారని గతంలో కూడా బ్రాహ్మణ అభ్యర్థులని ప్రజలు ఆదరించి గౌరవించిన సందర్భాలు ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ మీడియా సమావేశంలో స్వరూప్ రాజ్, పివిఎల్ నారాయణరావు, ఉమా శంకర్ రావు, యాదగిరిరావు, తదితర బ్రాహ్మణ ప్రముఖులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం

వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది మేయర్ ఉమారాణి



నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 1 (డీకే చాటింపు):నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్ఎస్ కమ్యూనిటీ హాల్ లో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం జిల్లా సంక్షేమ శాఖ వికలాంగులు ,వయోవృద్ధులు, మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నగర మేయర్ ఉమారాణి ప్రత్యేక ఆహ్వానితులుగా సీనియర్ సివిల్ జడ్జి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నీలిమ ముద్దసాని పాల్గొన్నారు. ప్రభుత్వపరంగా వృద్ధులందరికీ కావలసిన సౌకర్యాలు కల్పించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ఇందులో భాగంగానే 2007 చట్టంకు అనుబంధంగా 2026 చట్టం సవరించి తీసుకువచ్చారని మేయర్ ఉమారాణి తెలిపారు. వృద్ధుల పట్ల పిల్లలు కానీ ఇతరులు కానీ వివక్ష చూపిస్తే చట్టపరంగా శిక్షించడానికి డివిజన్ల వారీగా ఆర్డీవో స్థాయిలో ట్రిబ్యునల్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా సంక్షేమ అధికారిని సౌందర్య వివరించారు. జిల్లా వ్యాప్తంగా 300 ఫిర్యాదులందగా అందులో 190 ఫిర్యాదులు కలెక్టర్ అధ్యక్షతన పరిష్కరించామని వివరించారు. తల్లిదండ్రుల ఆస్తులు తీసుకొని వారిని ఆదరించని వారిపై చర్యలు తీసుకోవడానికి వారికి కావాల్సిన పోషణ బాధ్యత గా పరిహారం ఇపిస్తున్నట్లు తెలిపారు. ఒక ప్రభుత్వ ఉద్యోగి తల్లిదండ్రులకు నిరాధారణకు గురి చేస్తే కలెక్టర్ ద్వారా సంబంధిత వ్యక్తికి జరిమానా విధిస్తూ ప్రతినెలా పదివేల రూపాయలు తల్లిదండ్రులకు ఇప్పించుటకు అవార్డు జారీ చేశారు. వృద్ధులు తమ హక్కుల కొరకు దగ్గర్లోని ఆర్డీవో కార్యాలయాలను సంప్రదించాలని వెలుగు రాష్ట్ర అధికారి మురళి వివరించారు. మహిళా సంఘాలలో వృద్ధ మహిళల కొరకు సంఘాలు ఏర్పాటు చేసినట్లు , నిజామాబాద్ జిల్లా పరిధిలో 580 సంఘాలు ఉన్నాయని, చట్టాల గురించి తెలియజేయుట కొరకు తెలుగులో ఒక పుస్తకాన్ని తీసుకొచ్చామని దానిని ప్రతి గ్రామంలో పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర అధికారి మురళి తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో టిఎమ్ఆర్ ఫౌండేషన్, సీనియర్ సిటిజన్స్ ఫోరం ,వాసవి క్లబ్స్ జిల్లా డివిజన్ స్థాయి సీనియర్ సిటిజెన్ క్లబ్ ల ప్రతినిధులు, వృద్ధాశ్రమాల నుండి ,లాలన ,ఆలంబన,రాంపూర్ ప్రభుత్వ వృద్ధాశ్రమం ల నుండి పెద్ద ఎత్తున మహిళలు వృద్ధులు పాల్గొన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కరాటే రమేష్ ,వివిధ సంఘాల నుండి సీనియర్లు రాజేశ్వర్, దారం గంగాధర్ రాజేశ్వరి, భూమన్న, మురారి బర్ల సత్యనారాయణ, అశోక్ కుమార్, , సిడిపిఓ విజయలక్ష్మి, సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు సుర హర గోపాల్ అష్ట గంగాధర్,కిరణ్,శ్రీనివాస్, నదీమ్ తదితరులు పాల్గొన్నారు.



కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి





నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 01(డీకే చాటింపు):ఆర్మూర్ నియోజకవర్గంలోనిఉమ్మడి నందిపేట్ మండలశీ రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్మూర్ ఎమ్మెల్యే లిపైడి రాకేష్ రెడ్డి హాజరై లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కళ్యాణ లక్ష్మి చెక్కులు 85 మందికి, షాదీ ముబారక్ చెక్కులు 19 మందికి మొత్తం 104 మందికి రూ. 1,00,116/- చొప్పున మొత్తం 1,04,12,064/- విలువైన చెక్కులను అందజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల వివాహానికి ఆర్థిక భారం తగ్గించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాలను అమలు చేస్తోందని, ఆర్మూర్ నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని అన్నారు.ఉమ్మడి మండలాల అధికారులు, నందిపేట్ మండల బిజెపి అధ్యక్షుడు పటేళ్ల రాజు నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షులుగా కుంభాల రాజేష్

బెల్లంపల్లి(డీకే చాటింపు) పట్టణ వంం సెల్ అధ్యక్షులుగా కుంభాల రాజేష్ నియమితులయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా నియామకానికి కృషి చేసిన బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పైడిమల్ల నర్సింగ్, పట్టణ అధ్యక్షులు బండి ప్రభాకర్, టీపీసీసీ మెంబర్ చిలుముల శంకర్, ఎస్సి సెల్ రాష్ట్ర నాయకులు మల్లారపు చినరాజం కి పట్టణ కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటు అన్నగారిన వర్గాల గొంతుకగా నిలుస్తానని వారి హక్కులు సంక్షేమం సామాజిక న్యాయం కోసం తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు.



సేవా సేతు అభియాన్ -- పీఎం సూర్య ఘర్ పథకంపై అవగాహన కార్యక్రమం



నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 01 (డీకే చాటింపు): ఈరోజు TGNPDCL, TGREDCO మరియు బ్యాంకుల సంయుక్త ఆధ్వర్యంలో కేంద్ర నూతన మరియు పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ (MNRE) మార్గదర్శకాల మేరకు "సేవా సేతు అభియాన్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమం 01.10.2026 నుండి 03.10.2026 వరకు నిజామాబాద్‌లో నిర్వహించ బడుతోంది. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు సౌర విద్యుత్ వినియోగం, రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలు మరియు పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా లభించే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఆపరేషన్స్) శ్రీ రాజేశ్వర్ రావు గారు మాట్లాడుతూ, గృహ అవసరాల కోసం సౌర విద్యుత్‌ను వినియోగించు కోవాలనిప్రజలకుసూచించారు.

డిస్ట్రిక్ట్ మేనేజర్, TGREDCO రవీందర్ మాట్లాడుతూ, పీఎం సూర్య ఘర్ పథకం కింద ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ వివరాలను ప్రజలకు వివరించారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబం ఈ సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్టేట్ బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ బిజయ కుమార్ సాహూ గారు మాట్లాడుతూ, పీఎం సూర్య ఘర్ పథకం కింద బ్యాంకుల ద్వారా అందుబాటులో ఉన్న రుణ సదుపా యాలను వివరించారు. పథకం మార్గదర్శకాల ప్రకారం 3 KW వరకు సోలార్ వ్యవస్థల ఏర్పాటుకు, ఆదాయ ధృవీకరణ పత్రం అవసరం లేకుండా 2 లక్షల వరకు రుణ సదుపాయం అందుబాటులో ఉందని వివరించారు. అలాగే పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా లభించే వివిధ ప్రయోజనాలను ప్రజలకు వివరించి, అర్హత కలిగిన వారు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో SBI నిజామాబాద్ రీజినల్ మేనేజర్ రవికిరణ్ గారు, డివిజనల్ ఇంజనీర్ ఎం.డి. ముక్తార్ DE డిచ్‌పల్లి హరిచంద్ బ్యాంకర్లు, సోలార్ వెండర్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ప్రధాన ఉ ద్దేశ్యం రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థల ఏర్పాటు, ప్రభుత్వ సబ్సిడీ, బ్యాంకు రుణ సదుపాయాలు మరియు పీఎం సూర్య ఘర్ పథకం ప్రయోజనాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడం, అలాగే పర్యావరణహితమైన పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించడం.లీడ్ బ్యాంక్మేనేజర్ కే రాజు తదితరులు పాల్గొన్నారు.



వృద్ధుల మహిళా స్వయం సహాయక సంఘాలు పొదుపుకు పరిమితం కారాదు

-వృద్ధుల మహిళా స్వయం సహాయక సంఘాలు అన్ని రంగాల్లో రాణించాలి... -తెలంగాణ రాష్ట్ర సహాయక సంఘాల విధానం పలు రాష్ట్రాలకు ఆదర్శం... -ఆరోగ్యం,ఆర్థికాభివృద్ధితో పాటు నిరంతర విద్యపై దృష్టి సారించాలి... -జిల్లా కలెక్టర్ ప్రియాంక... -నారాయణపేటలో ఘనంగా అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం...





నారాయణపేట,(డీకే చాటింపు): వృద్ధుల మహిళా స్వయం సహాయక సంఘాలు ఆరోగ్యం,ఆర్థికాభివృద్ధితో పాటు నిరంతర విద్యపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అన్నారు. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా నారాయణపేట మండలం సింగారం స్టేజీ వద్ద గల వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో సెర్ప్ ఆధ్వర్యంలో వృద్ధుల మహిళా స్వయం సహాయక సంఘాల కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. వృద్ధులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వృద్ధుల మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు పొదుపు అలవాటును కొనసాగిస్తూ,సంఘాల ద్వారా ఆర్థికాభివృద్ధితో పాటు ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి,నిరంతర విద్యపై కూడా దృష్టి సారించాలని సూచించారు. మహిళా స్వయం సహాయక సంఘాలు రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా విజయవంతంగా కొనసాగుతున్నాయన్నారు. మహిళలు ఒక్కొక్క రూపాయి పొదుపు చేసుకుంటూ బ్యాంకు లావాదేవీలు నిర్వహించి, సంఘాలుగా ఏర్పడి తమ అవసరాలకు అనుగుణంగా ఆర్థిక సహాయం పొందుతూ స్వావలంబన దిశగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల విధానం దేశంలోని పలు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని కలెక్టర్ తెలిపారు.ఇతర రాష్ట్రాల మహిళా సంఘాల ప్రతినిధులు తెలంగాణలోని స్వయం సహాయక సంఘాల పనితీరును అధ్యయనం చేసి,వాటి విధానాలను అనుసరిస్తున్నారని వివరించారు.వృద్ధుల మహిళా స్వయం సహాయక సంఘాలు కేవలం పొదుపు, రుణ కార్యకలాపాలకే పరిమితం కాకుండా మహిళలకు పరస్పర సహకారం,ఆత్మీయత, ఆరోగ్యం తదితర అంశాలపై చర్చించుకునే వేదికగా కూడా ఉపయోగపడాలని కలెక్టర్ సూచించారు.సభ్యులు ఆరోగ్యం,పోషకా హారం, జీవన విధానంపై పరస్పరం అవగాహన కల్పించుకోవడంతో పాటు, తమకు తెలిసిన కుట్టు, అల్లికలు తదితర నైపుణ్యాలను మరింత అభివృద్ధి చేసుకుని అదనపు ఆదాయ మార్గాలను అన్వేషించాలని కోరారు. స్వయం సహాయక సంఘాల సమావేశాలను క్రమం తప్పకుండా చురుకుగా నిర్వహించేలా సెర్ప్,డీపీఎం, డీఆర్డీఏ పీడీ,ఏపీఎంలు తదితర అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు.సంఘాల సభ్యులు సమావేశాల్లో చురుకుగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ముఖ్యంగా మొదటి ఆరు నెలల్లో సభ్యుల క్రియాశీల భాగస్వామ్యాన్ని పెంచితే సంఘాల కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు. వయస్సు పెరిగిన తర్వాత చదువు అవసరం లేదనే భావనను విడనాడాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కొత్త విషయాలను నేర్చుకోవడానికి వయస్సు ఎప్పుడూ అడ్డంకి కాదని, ప్రతి ఒక్కరూ జీవితాంతం విద్యార్థులుగా వృద్ధుల మహిళలు ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించే పరీక్షల్లో చురుకుగా పాల్గొనాలని కలెక్టర్ కోరారు.పరీక్షలంటే భయపడాల్సిన అవసరం లేదని,సాధారణ స్థాయిలో నిర్వహించే ఈ పరీక్షల్లో ప్రతి ఒక్కరూ ధైర్యంగా పాల్గొని తమ అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.అనంతరం కలెక్టర్ స్వయంగా వృద్ధుల దగ్గరకు వెళ్లి వారిని ఎంతో అప్యాయంగా పలకరించి, యోగ క్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు.వారందరికీ పింఛన్ వస్తుందా లేదా అని వాకబు చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో వెంకట్ రాములు,డిప్యూటీ డీ ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సిద్ధప్ప,సెర్ప్ ప్రాజెక్ట్ మేనేజర్ బాలస్వామి,జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి,కోశాధికారి అంజమ్మ,జోగిని వ్యవస్థ నిర్మూలన సంస్థ సభ్యురాలు హాజమ్మ,డీపీఎంలు గోవింద్, మాసన్న,ఆరోగ్య శిబిరం వైద్యులు డాక్టర్ నరసింహ రావు సగరి,వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



మొక్కల సంరక్షణలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

పెగడపల్లి: మొక్కల సంరక్షణలో తగు జాగ్రత్తలు, మెలకువలు తీసుకొని మొక్కలను సంరక్షించాలని, కొనుగోలు కేంద్రాలలో నిల్వ ఉన్న వరి ధాన్యం ఒంగోలను వేగవంతం చేయాలని సిబ్బందికి పెగడపల్లి ఎంపీడీఓ ఇ. ప్రేమ్ సాగర్ ఆదేశించారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని రాజారాంపల్లి, కీచులాటపల్లి , ఎల్లాపూర్ గ్రామాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఇ. ప్రేమ్ సాగర్‌సందర్శించి ఆయా గ్రామాల్లోని నర్సరీలను, పల్లె ప్రకృతి వనాలను, వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. మొక్కల సంరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వన సేవకులకు, క్షేత్ర సహాయకులకు పలు సూచనలు చేశారు.

ప్రజల జీవన స్థితిగతులపై జాతీయ గణాంక శాఖ సర్వే

రామగుండం: రామగుండం కార్పొరేషన్ ప్రజల జీవన స్థితిగతులపై జాతీయ గణాంక శాఖ సర్వే నిర్వహిస్తున్నట్లు గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. గుర్రం శ్రీనివాస్ గౌడ్ కలిసి సర్వేకు సంబంధిం చినటువంటి కరపత్రాలను అందించి సర్వే ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా గుర్రం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన పట్టణాలలో రామగుండంఉందని పట్టణా లు గ్రామాలలో ప్రజల ఉ పాధి స్థితిగతులపై సర్వే చేసినట్లు తెలిపారు.

బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 01(డీకే చాటింపు): నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం బాధ్యతలు స్వీకరించారు. దాదాపు రెండు నెలల పాటు కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రసూతి సెలవులో ఉండగా, నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఇంచార్జి కలెక్టర్ గా విధులు నిర్వర్తించారు. సెలవు ముగిసిన మీదట కలెక్టర్ ఇలా త్రిపాఠి తిరిగి నిజామాబాద్ జిల్లా పాలనాధికారిగా గురువారం బాధ్యతలు చేపట్టారు.

తమిళనాడులో రూ.1000 కోట్ల పైగా సైబర్ మోసాలు



ఢిల్లీ:తమిళనాడులో ఇప్పటివరకు రూ.1,1 00 కోట్ల నష్టం వాటిల్లిన సైబర్ మోసాలకు సంబంధించి లక్షకు పైగా ఫిర్యాదులు నమోదయ్యాయని నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్సీఆర్పీ) తెలిపింది. సైబర్ నేరస్థులు ఫిషింగ్ ఇమెయిల్ లు, నకిలీ వెబ్‌సైట్‌లు లేదా హానికరమైన అటాచ్‌మెంట్‌లు వంటి మోసపూరిత వ్యూహాలను ఉపయోగించి ప్రజలను మోసం చేశారు. భారీ రాబడి వస్తుందని నమ్మబలికి నకిలీ ఆన్‌లైన్ లింక్‌లను క్లిక్ చేయించి భారీ స్కామ్‌లకు పాల్పడ్డారు. అందిన అనేక ఫిర్యాదులలో పెట్టుబడి స్కామ్‌లు, డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లు ఉన్నాయి. 2024లో ఎన్సీఆర్పి పోర్టల్‌లో 1,27,041 ఫిర్యాదులు నమోదయ్యాయి. అందులో 13,287 పెట్టుబడి స్కామ్‌లు కాగా, 4,439 డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లుగా నివేదించబడ్డాయి. రూ. 1,673 కోట్లు నష్టపోయారని, అందులో రూ. 772 కోట్లు స్తంభింపజేసి, రూ. 84 కోట్లు బాధితులకు తిరిగి ఇచ్చామని సైబర్ క్రైమ్ అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సందీప్ మిట్టల్ తెలిపారు. ఈ సంవత్సరం జూలై వరకు రూ.1,010 కోట్ల నష్టం జరిగినట్లు నివేదించబడింది. అందులో రూ.314 కోట్లు స్తంభింప జేయబడ్డాయి. అవసరమైన కోర్టు ఆదేశాలు పొందిన తర్వాత రూ.62.4కోట్లు బాధితులకు తిరిగి ఇవ్వబడ్డాయి. తమిళనాడు సైబర్‌క్రైమ్ వింగ్ ప్రయత్నాల కారణంగా, మద్రాస్ హైకోర్టు అన్ని జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌లకు సర్క్యులర్ జారీ చేసిందని, స్తంభింప చేసినదబ్బును బాధితులకు తిరిగి ఇవ్వడానికి ఎఫ్ఐఆర్ లు నమోదు చేయమని పట్టుబట్టవద్దని ఆదేశిస్తూ మిట్టల్ చెప్పారు.

ఓల్డ్ సిటీలో మెట్రో అడుగులు..



హైదరాబాద్, : హైదరాబాద్ పాతనగరం మెట్రో విస్తరణ పనులను వేగవంతం చేయాలని ఊఓఖీఒ, ఊంఓఒ అదనపు ఎండీ బి.అజిత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. దారుషిఫా నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్ల మార్గంలో రోడ్డు విస్తరణ పనులను ఆయన పరిశీలించారు. మొత్తం 888 ప్రభావిత ఆస్తుల్లో 833 ఇప్పటికే స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. మిగిలిన 55 ఆస్తుల్లో ఉన్న వారసత్వ, పురాతన భవనాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. విద్యుత్, నీటి పైపులు తదితర యుటిలిటీల తరలింపును, ఆస్తుల తొలగింపును వేగవంతం చేసి త్వరగా ఆర్వోడబ్ల్యూ అందుబాటులోకి తేవాలని సూచించారు.హైదరాబాద్ పాతనగరం మెట్రో రైలు విస్తరణ పనులనుమరింత వేగవంతం చేసేందుకు అధికారులు చర్యలు ముమ్మరం చేశారు. మెట్రో కారిడార్ నిర్మాణానికి సంబంధించిన అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి భూసేకరణ, ఆస్తుల తొలగింపు, యుటిలిటీల తరలింపు పనులను త్వరగా పూర్తి చేయాలని హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (ఊఓఖీఒ), హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్ (ఊంఓఒ) అదనపు మేనేజింగ్ డైరెక్టర్ బి.అజిత్‌రెడ్డి ఆదేశించారు. ఇవాళ ఆయన ఓల్డ్‌సిటీలో దారుషిఫా నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్ల పరిధిలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మెట్రో రైల్ చీఫ్ ఇంజినీర్ ఎస్.భాస్కర్‌రెడ్డితో కలిసి వివిధ ప్రాంతాల్లో పర్యటించి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కారిడార్ అభివృద్ధికి మొత్తం 888 ప్రభావిత ఆస్తులను గుర్తించగా.. ఇప్పటివరకు 833 ఆస్తులను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వివరించారు. మిగిలిన 55 ఆస్తులకు సంబంధించి వారసత్వ కట్టడాలు, పురాతన భవనాలు ఉండటంతో వాటి విషయంలో తీసుకుంటున్న చర్యలపై అజిత్‌రెడ్డి సమీక్షించారు. చారిత్రక నిర్మాణాలకు ఇబ్బంది కలగకుండా, మెట్రో పనులకు అవసరమైన మార్గాన్ని సిద్ధం చేసేందుకు ప్రత్యామ్నాయ చర్యలను పరిశీలించాలని సూచించారు. మెట్రో కారిడార్‌లో విద్యుత్ తీగలు, స్తంభాలు, వాటర్ వర్క్స్ పైప్‌లైన్లు తదితర యుటిలిటీలు పనులకు అడ్డంకిగా మారకుండా వాటిని సురక్షితంగా తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు ఎండీ ఆదేశించారు. భూసేక రణ పూర్తయిన ప్రాంతాల్లో ప్రభావిత ఆస్తుల తొలగింపును కూడా త్వరగా పూర్తి చేయాలని సూచించారు.పాతనగరం మెట్రో పనులను వేగంగా పూర్తిచేసి స్థానిక ప్రజలకు మెరుగైన ప్రజా రవాణా సౌకర్యం అందించాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలను అధికారులు చిత్తశుద్ధితో అమలు చేయాలని అజిత్‌రెడ్డి పేర్కొన్నారు.

మెట్రో పనులకు స్థానిక ప్రజల నుంచి సానుకూల స్పందన లభిస్తోందని, వారు తమవంతు సహకారం అందిస్తున్నారని తెలిపారు. కారిడార్‌కు సంబంధించిన అన్ని ప్రభుత్వ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి త్వరితగతిన రైట్ ఆఫ్ వే అందుబాటులోకి తీసుకురావాలని సూచించా రు. భూసేకరణలో ఎదురైన సవాళ్లను అధిగమించేందుకు కృషి చేసిన రెవెన్యూ అధికారులను ఆయన అభినందించారు.

'తిరిగి వెళ్లిపోండి'.. బ్రిటన్‌లో భారతీయుల భవిష్యత్తు ప్రశ్నార్థకం..!



యుకె:విదేశాల్లో, ముఖ్యంగా అమెరికా, బ్రిటన్ వంటి దేశాల్లో, భారతీయులు వీసా దరఖాస్తుల ఆలస్యం, వీసా తిరస్కరణ, వీసా రద్దు, వీసా ఫార్మాలిటీల కోసం స్వదేశానికి తిరిగి వెళ్ళాల్సిన అవ సరం వంటి అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా, అమెరికాలో నాన్-ఇమ్మిగ్రెంట్ వీసాల కోసం థర్డ్ కంట్రీ వీసా ఆప్షన్ రద్దు కావడంతో, వీసా ఇంటర్వ్యూల కోసం భారతీయులు స్వదేశానికి తిరిగి వెళ్లాల్సి వస్తోంది,ఇది వీసా ఆలస్యాలకు దారితీస్తోంది. విద్యార్థులు వీసాలు రద్దు అయినప్పుడు బహిష్కరణకు గురి కావడం లేదా చదువును కొనసాగించలేకపోవడం వంటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

బ్రిటన్ లో తిరిగి వెళ్లనివారిపై ఉక్కుపాదం: బ్రిటన్‌లో నివసిస్తున్న వేలాది మంది భారతీయుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతోంది. వీసా గడువు ముగిసినప్పటికీ తమ దేశాలకు తిరిగి వెళ్లని వారిని వెనక్కి తీసుకునే విషయంలో సహకరించని దేశాలపై ఉక్కుపాదం మోపాలని యుకె ప్రభుత్వం నిర్ణయించింది. ఈ జాబి తాలో భారత్, పాకిస్థాన్, నైజీరియాలు ఉండటంతో, ఆయా దేశాల పౌరులకు వీసాలు జారీ చేయడంలో కఠిన ఆంక్షలు విధించనున్నట్లు బ్రిటన్‌కు కాబోయే హోం సెక్రటరీ (లేబర్ పార్టీ షాడో హోం సెక్రటరీ) యెవెట్ కూపర్ ఉద్ఘాటించి గట్టిగా హెచ్చరించారు. వీసా విధానమే బేరసారాల అస్త్రంగా: అక్రమ వలసదారులను నియంత్రించడంలో భాగంగా బ్రిటన్ ప్రభుత్వం 'రిటర్న్స్' ఒప్పందా లను (తిరిగి పంపించే ఒప్పందాలు) కఠినంగా అమలు చేయాలని భావిస్తోంది. ఈ ఒప్పందాల ప్రకారం వీసా గడువు ముగిసినా లేదా చట్టవిరుద్ధంగా దేశంలోకి ప్రవేశించిన తమ పౌరులను ఆయా దేశాలు తిరిగి వెనక్కి తీసుకోవాలి. అయితే, ఈ ప్రక్రియలో కొన్ని దేశాలు సహకరించడం లేదని బ్రిటన్ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో వీసా విధానాన్ని ఒక 'బేరసారాల అస్త్రంగా' వాడుకోవాలని కొత్త ప్రభుత్వం ఆలోచిస్తోంది.

ఆలస్యం చేస్తే : ఒకవేళ భారత్ వంటి దేశాలు తమ పౌరులను వెనక్కి తీసుకోవడంలో ఆలస్యం చేస్తే ముందుగా వీసా దరఖాస్తు రుసుములను భారీగా పెంచాలని, వీసా దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను ఉ ద్దేశపూర్వకంగా ఆలస్యం చేయాలని, బ్రిటన్ హోం ఆఫీస్ గణాంకాల ప్రకారంవీసా గడువు ముగిసినా బ్రిటన్ దేశంలోనే ఉండిపోయినవారిలో భారతీయులే అత్యధిక సంఖ్యలో ఉన్నారు. 2020 నాటికే దాదాపు 20,706 మంది భారతీయులు ఈ జాబితాలో ఉన్నట్లు అంచనా.

సాఫ్ట్ వేర్ ఇండస్ట్రీకి ఏమైంది..?



వారంలో ఐదు రోజులు పని.. ఐదు అంకెలకు మించిన జీతం.. బోనస్‌లు.. ఇంక్రిమెంట్లు.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సౌకర్యాలు.. కంపెనీ మారితే చాలు శాలరీ హైక్ అయ్యేది. కనివిని ఎరుగని రేంజ్ లో కనక వర్షం కురిసేది. ఐటి ఇండస్ట్రీలో పనిచేసే ఎంప్లాయి ల గురించి పై ఉపోద్ఘాతం మాదిరిగానే చెప్పుకునేవారు.. అంతేకాదు ఐటీ పరిశ్రమలో పనిచేసే వారికి అమ్మాయిలను ఇవ్వడానికి చాలామంది పోటీపడేవారు. కోరినం త కట్నం.. తగినంత బంగారం.. కావలసినంత పొలాలు ఇచ్చేవారు. ఇప్పుడు పరిస్థితి మారిపోయింది.ప్రపంచ వ్యాప్తంగా ఏర్పడుతున్న పరిస్థితులు.. ఐటీ సేవలకు తగ్గిన గిరాకీ.. ఫలితంగా ఐటి పరిశ్రమ తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటోంది. పైగా కృత్రిమ మేధ అందుబాటులోకి రావడంతో చాలామంది ఉద్యోగాలు కోల్పోతున్నారు. గడచిన మూడు సంవత్సరాలుగా ఐటీ పరిశ్రమలో తొలగింపులు తప్ప కొత్త నియామకాలు లేవు. ప్రాంగణ నియామకాలు లేకపోవడంతో చాలామంది నిరుద్యో గులుగా మిగులుతున్నారు. ఒకవేళ నియామకాల ప్రక్రియ జరిగినప్పటికీ ఉద్యోగాలు తక్కువ స్థాయిలో ఉంటున్నాయి. ఇక కోర్ ఇంజనీరింగ్ కు డిమాండ్ తగ్గడంతో చాలామంది సాఫ్ట్వేర్ వైపుకు వస్తున్నారు. దీంతో కోర్సులు చదివేవారు పెరిగిపోతున్నారు. ఉద్యోగాలు వారికి తగ్గట్టుగా లేకపోవడంతో నిరుద్యోగం పెరిగిపోతుంది. ఉద్యోగాల కల్పనలో అంతరం వల్ల యువతలో నిరాశ కనిపిస్తోంది.మూడు సంవత్సరాలుగా ఐటీ ఇండస్ట్రీ తిరోగమనాన్ని ఎదుర్కొంటున్నది. ఇదే అదునుగా కంపెనీలు కూడా అడ్డగోలుగా ఉద్యోగాలలో కోతలు విధిస్తున్నా యి. దీంతో చాలామంది ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతున్నా రు. ఇక మన దేశంలో పేరు పొందిన ఐటీ కంపెనీలు ఉద్యోగాల కోత విధిస్తున్నాయి. తాజాగా టిసిఎస్ కంపెనీ కూడా ఉద్యోగాలలో దారుణమైన కోత విధించింది ఆటోమేషన్ యుగంలో కంపెనీ అవసరాలు తీర్చలేని ఉద్యోగులను మొహ మాటం లేకుండా బయటికి పంపించేస్తోంది. సంస్థతో దీర్ఘకాలం అనుబంధం కలిగిన ఉద్యోగులకు మాత్రం రెండు సంవత్సరాల పాటు వేతనాన్ని పరిహారంగా ఇస్తోంది. ఈ ఏడాది జూలై నెల లో దాదాపు 12,000 మందికి ఉద్వాసన పలికింది టీసీఎస్. ఇందులో భాగంగానే వారికి 3 నెలల పాటు నోటీస్ పీరియడ్ ఇస్తోంది. ఆ మూడు నెలలకు కంపెనీ ఉద్యోగులకు వేతనం చెల్లిస్తోంది. దీనికి తోడు అదనంగా ఆరు నెలల నుంచి రెండు సంవత్సరాల వరకు పరిహారం ప్యాకేజీ కింద వేతనం చెల్లిస్తోంది. ఎనిమిది నెలలకు మించి బెంచ్ పై ఉండే వారికి సింప్లర్ ప్యాకేజీ అమలు చేస్తోంది. వారికి నోటీస్ పీరియడ్లో ఉన్న వేతనాలు మాత్రమే చెల్లిస్తోంది.సంస్థతో 10 నుంచి 15 సంవత్సరాల అనుబంధం ఉన్న వారు తాజా లే ఆఫ్ లో ఉద్యోగం కోల్పోతే.. వారికి ఏడాదిన్నర పాటు వేతనాన్ని చెల్లిస్తోంది. 15 సంవత్సరాలకు మించి సంస్థతో అనుబంధం ఉన్నవారికి గరిష్టంగా రెండు సంవత్సరాలు పాటు వేదనంగా చెల్లిస్తోంది. అవుట్ ప్లేస్మెంట్ సేవలను కూడా అందిస్తోంది. ఒకవేళ మానసిక ఆరోగ్యం బాగోలేకపోయిన వారికి టిసిఎస్ కేర్ ప్రోగ్రాం కింద చికిత్స లేదా తెరపి అందిస్తోంది. ఒకవేళ రిటర్మెంట్ కు దగ్గర పడిన వారికి ముందస్తు పదవి విరమణ కూ అవకాశం కల్పిస్తోంది టిసిఎస్. వీరికి వారి అనుభవాన్ని బట్టి ఆరు నెలల నుంచి రెండు సంవత్సరాల వరకు వేతనాన్ని పరిహారం ప్యాకేజీ కింద చెల్లిస్తోంది. అంతేకాదు బీమా సౌకర్యా న్ని కూడా కల్పిస్తోంది.ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో పనిచేసే ఉద్యోగులకు కష్టాలు మొదలయ్యాయి. ఇప్పటికే టీసీఎస్ వంటి దిగ్గజ సంస్థ ఈ ఆర్థిక సంవత్సరం పూర్తయ్యే నాటికి 12,000 మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు ప్రకటించడం పరిశ్రమ ను షాక్ కు గురి చేసింది. అమెరికా టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ కూడా ఈ ఏడాది ఇప్పటివరకు 15,000 మంది ఉద్యోగులను తొలగించడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడు నేషననల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్ వేర్ అండ్ సర్వీసెస్ కంపెనీస్ మరింత ఆందోళన కలిగించే విషయం చెప్పింది. రాబోయే రోజుల్లో మరిన్ని లేఆఫ్స్ ఉంటాయని అంచనా వేస్తోంది. దీంతో సాఫ్ట్ వేర్ ఉద్యోగుల భవిష్యత్తుపై నీలి నీడలు కమ్ముకున్నాయి. ఆర్టిఫీ షియల్ ఇంటెలిజెన్స్ ఆటోమేషన్ కారణంగా టెక్ ఇండస్ట్రీలో భారీ మార్పులు వస్తున్నట్లు నాస్కామ్ తెలిపింది. బెంగళూరులో జరిగిన మీటింగ్ లో ప్రస్తుతం ఐటీ ఇండస్ట్రీలో పరిణామాలపై చర్చించింది. వర్క జరిగే విధానం పూర్తిగా మారిపోతోందని పేర్కొంది. సంప్రదాయ నైపుణ్యాల అవసరం చాలా తక్కువగా ఉంటుందని, కంపెనీలు తమ లక్ష్యాలకు అనుగుణంగా అడ్జస్ట్ అవుతున్నట్లు వివరించింది. ఐటీ ఇండస్ట్రీ ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి సరికొత్త టెక్నాలజీ వైపు వెళ్తోందని నాస్కామ్ ప్రెసిడెంట్ రమేష్ నంబియర్ పేర్కొన్నారు. ఈ మార్పు ద్వారా ఉద్యోగులను ఎక్కువగా నియమించుకోవడంపై జాబ్ గ్రోత్ ఆధారపడదని తెలిపారు. అయితే ఉద్యోగులపై ఎక్కువ ప్రభావం పడకుండా ఉండేలా కంపెనీలకు సాయం చేసేందుకు నాస్కామ్ ప్రణాళికలు రూపొందిస్తోందని చెప్పారు.ఐటీ ఇండస్ట్రీలో రాబోయే రోజుల్లో డిమాండ్ పెరుగుతుందని, అయితే కొత్త నైపుణ్యాలు ఉన్నావారికే అవకాశాలు లభిస్తాయని నాస్కామ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ వెలమకన్ని తెలిపారు. ముఖ్యంగా ఏఐ నైపుణ్యాలు అవసరం అన్నారు. క్లయింట్లు ప్రతి సంవత్సరం 15 శాతం మెరుగైన ఉత్పాదక కోరుకుంటున్నారని, కంపెనీలు పాత టెక్నాలజీపై పని చేసే ఉద్యోగులను కోరుకోవని చెప్పారు. అయితే ఎంట్రీ లెవెల్ఉద్యోగులకు ఇది మంచి అవకాశం అని పేర్కొన్నారు. వారికి కొత్త సాంకేతికతపై శిక్షణ ఇస్తే ఉద్యోగాలు కోల్పోయే ముప్పు ఉండదన్నారు.లేఆఫ్స్ కారణంగా ఉద్యోగాలు కోల్పోతున్న వారిలో ఎక్కుగా మిడ్, హై లెవెల్ ఉద్యోగులే ఉంటున్నారు. ఎంట్రీ లెవెల్ ఉద్యోగులపై ఎక్కువ ప్రభావం లేదు. జీతాలు ఎక్కువగా ఉండటం, కొత్త నైపుణ్యాలు లేకపోవడంతో కంపెనీలు మిడ్, హై లెవెల్ సిబ్బందిని తొలగించి ఖర్చు తగ్గించుకుంటున్నాయి. ఐటీ ఇండస్ట్రీలోనే కొనసాగాలంటే ఎప్పటికప్పుడు అధునాతన సంకేతికతల్లో నైపుణ్యం పెంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

ఇండియా ఆపరేషన్ సముద్ర

చంద్రుడి గుట్టు మట్లు తెలుసుకుంది. సూర్యుడి మీద కూడా ప్రయోగాలు చేస్తోంది. అంతరిక్షంలో భారతీయ జెండాలు రెపరెపలాడించింది. నింగి, నేల, అంతరిక్షం.. ఇలా మూడు విభాగాలలో భారత్ తన సత్తాను చూపించింది. ఇకపై నీటిలో కూడా తన సామర్థ్యాన్ని నిరూపించుకోబోతోంది.అంతరిక్ష ప్రయోగాలతో ప్రపంచాన్ని మొత్తం తన వైపు తిప్పుకున్న భారత్.. ఇప్పుడు సముద్రంలో కూడా ప్రయోగాలను మొదలు పెట్టబోతోంది. ఎందుకంటే సముద్రంలో విపరీతమైన ఖనిజాలు.. విలువైన నిక్షేపాలు ఉన్నాయి. ఆ విలువైన నిక్షేపాలను గనుక బయటికి తీస్తే భారత ఆర్థిక ముఖ చిత్రం పూర్తిగా మారిపోతుంది.భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో అతి త్వరలోనే సముద్రయాన్ ప్రాజెక్టుతో సముద్రపు లోపల ఉన్న రహస్యాలను తెలుసుకునేందుకు కీలక ప్రయోగం చేపట్టనుంది.. రెండేళ్ల క్రితమే సముద్రయాన్ ప్రాజెక్టును ఇస్రో అనౌన్స్ చేసింది.. అందుకోసం ప్రత్యేక సబ్ మెరైన్ ను రూపొందించింది. సముద్రయాన్ మిషన్ అనే ప్రయోగం ద్వారా మహా సముద్రాల అన్వేషణలో భాగంగా సముద్రాల లోపల ఉన్న ఖనిజ సంపదను అన్వేషించడానికి భారత ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో ఇస్రో శాస్త్రవేత్తలు మరో అడుగు ముందుకు వేసి మహా సముద్రాలలో ఉన్న ఖనిజ సంపదను కనుగొనేందుకు మత్స్య 6000 అనే సబ్ మెర్సిబుల్ మిషన్ ద్వారా చెన్నై తీరంలోని 5 వేల మీటర్ల లోతులో ప్రయోగాత్మక ప్రయోగాలు చేపట్టారు. ఆ తర్వాత మరింత లోతులో పరిశోధనలు చేపట్టనుంది. మన దేశ పరిశోధకులు సముద్రయాన్ ప్రయోగాన్ని మొదలుపెట్టారు. ఈ ప్రయోగంలో భాగంగా చెన్నై ఆధ్వర్యంలో నాలుగో తరం సబ్ మెరైన్ మత్స్య 600 ను మే నెలలో సముద్ర జలాల్లోకి ప్రవేశపెడతారు.డీప్ ఓషియన్ మిషన్ లో భాగంగా ఈ సబ్ మెరైన్ ను రూపొందించారు. 500 మీటర్ల లోతు వరకు ముగ్గురు ఆక్వా నాట్స్ ఇందులో ప్రయాణిస్తారు. ఒకవేళ కనుక ఈ ప్రయోగం విజయవంతం అయితే అమెరికా, రష్యా, చైనా, ఫ్రాన్స్, జపాన్ సరసన భారత్ నిలుస్తుంది. సముద్ర జలాల్లో విలువైన నిక్షేపాలతో పాటు, అరుదైన ఖనిజాలు కూడా ఉన్నాయి. కాకపోతే వీటిని అన్వేషించడం అంత సులువు కాదు. సముద్ర అంతర్భాగంలో అత్యంత కఠినమైన వాతావరణం ఉంటుంది. సముద్రాలలో నిత్యం జలాలు ఆటుపోట్లకు గురవుతుంటాయి. అంతర్భాగంలో కూడా విపరీతమైన ఒత్తిడి ఉంటుంది. అలాంటప్పుడు అందులో ప్రయోగాలు చేయడం కత్తి మీద సాము లాంటిది. సబ్ మెరైన్ లు కూడా కొన్ని సందర్భాలలో ప్రమాదాలకు గురవుతుంటాయి. ఇన్ని ప్రతికూలతలు ఉన్నాయి కాబట్టి.. సముద్రంలో ప్రయోగాలు చేయడం అంత ఈజీ కాదు. సముద్ర గర్భంలో నిక్షేపాలను బయటకు తీస్తే.. వాటి ద్వారా ఎంతో విలువైన విదేశీ మారక ద్రవ్యాన్ని సొంతం చేసుకోవచ్చు. ప్రయోగం విజయవంతం అయితే 2026 లేదా 2027 చివరిలో మానవ సహిత సముద్రయాన్ ప్రాజెక్ట్ ను ఇస్రో జరుపనుంది. 28 టన్నులు బరువు కలిగిన మత్స్య 6000 అనే సబ్ మెరైన్ మిషన్ ద్వారా ఈ ప్రాజెక్ట్ ను జా తీయ మహా సముద్ర సాంకేతిక సంస్థ ద్వారా ప్రాజెక్ట్ డైరెక్టర్ బాలాజీ రామకృష్ణన్ పర్యవేక్షణలో సముద్రయాన్ మిషన్ ను పూర్తి చేయనున్నారు. ఈ ప్రాజెక్టులో మానవ సహిత గా ముగ్గురు శాస్త్రవేత్తలను ఎంపిక చేసి ఇందులో ప్రయాణిం చనున్నారు.అంతరిక్షంలో పరిశోధనలు చేపట్టే శాస్త్రవేత్తలను ఆస్ట్రోనాట్స్ గా పిలుస్తారు. సముద్రం లోపల పరిశోధనలు చేసే వాళ్లను ఆక్వానాట్స్ గా పిలుస్తారు. ఫ్రాన్స్ సహకారంతో భారత్ సముద్రయాన్ ప్రయోగాన్ని చేపడుతుంది. ఇందులో ముగ్గురు శాస్త్రవేత్తలు సబ్ మెరైన్ లో వెళ్లి పరిశోధన చేస్తారు. అందులో ఇద్దరు భారత కు చెందిన శాస్త్రవేత్తలు ఇప్పటికే పరిశోధనలు మొదలుపెట్టారు. వారిలో జితేంద్ర పాల్ సింగ్, రాజు రమేష్ లు ఇప్పటివరకు 5000 మీటర్ల లోతు వరకు డైవ్ చేసిన భారత్ రికార్డుగా ఈ ప్రయోగం ద్వారా సాధిం చారు.

ఆర్థిక బాధ్యత ఇద్దరిదీ...



కుటుంబం ఆర్థికంగా బాగుండాలంటే దంపతులిద్దరూ ఒక్క మాటపై ఉండాలి. డబ్బు విషయంలో ఇద్దరి మనసులో పొదుపు చేయాలని ఉంటే, కచ్చితంగా ఆ కుటుంబానికి ఆర్థిక సమస్యలు రావు. అయితే ప్రణాళికలు ఎలా వేసుకోవాలో చాలామందికి తెలియదు. ముఖ్యంగా కొత్తగా పెండ్లయిన దంపతులకు ఈ విషయంలో అవగాహన అంతంత మాత్రమే! అలాంటి వాళ్లు కొన్ని ఆర్థికపరమైన విషయాలు తెలుసుకుంటే మంచిది. కొత్త దంపతులు పెండ్లికి ముందు తమ ఆర్థిక పరిస్థితులు ఎలా ఉండేవో చర్చించుకోవాలి. అలాగే తమ అప్పులు, ఆస్తులు, పొదుపు చేసిన డబ్బు, అలవాట్లు, ఖర్చుల గురించి ఒకరికొకరు మాట్లాడుకోవాలి.ఇద్దరూ కలిసి డబ్బుపై ఒక అభిప్రాయానికి రావాలి. దాని విలువ గురించి చర్చించుకోవాలి. తర్వాత భవిష్యత్తు కోసం కొన్నిలక్ష్యాలను పెట్టుకోవాలి. అందులో షార్ట్ టర్మ్, లాంగ్ టర్మ్ గోల్స్ ఉండేలా చూసుకోవాలి. చిన్నచిన్న ఔటింగ్స్, కొత్త ఫోన్లు, కంప్యూటర్ల కొనుగోలు, ఎమర్జెన్సీ ఫండ్స్ వాటిని షార్ట్ టర్మ్ గోల్స్‌గా ఫిక్స్ చేసుకోవాలి. సొంతిల్లు, రిటైర్మెంట్ ప్లాన్స్ లాంటివి లాంగ్ టర్మ్ గోల్స్‌గా నిర్దేశించుకోవాలి. అనుకున్న లక్ష్యాలను అందుకునే దిశగా ప్రణాళికలు అమలుచేయాలి. భార్యాభర్తల మధ్య రహస్యాలు ఉండకపోవడం మంచిది. ముఖ్యంగా ఆర్థికపరమైన అంశాల్లో దాచివేతలు, దాటవేతలు భవిష్యత్తులో సమస్యాత్మకంగా పరిణమించే ప్రమాదం ఉంది. అందువల్ల ఆదాయం, పెట్టుబడి, అప్పుల విషయంలో ఇద్దరి మధ్య పారదర్శకత ఉండాలి. అప్పుడే వాళ్లలో నమ్మకం అనే బలమైన పునాది ఏర్పడుతుంది.ఆటుపోట్లు అందరికీ సహజం.

మెట్రో ప్లాట్ ఫాంల వద్ద స్టీల్ గ్రిల్స్



హైదరాబాద్, : హైదరాబాద్ మెట్రో రైల్ కార్పొరేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. మెట్రో ప్లాట్‌ఫామ్‌ల వద్ద స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని భావిస్తోంది. మెట్రో ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మొదట కొన్ని ఎంపిక చేసిన మెట్రో స్టేషన్లలో ఈ స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు చేసి.. ఆ తర్వాత క్రమంగా అన్ని స్టేషన్లకు విస్తరించాలని చూస్తోంది. రానున్న రెండున్నర ఏళ్లలో హైదరాబాద్‌లోని అన్ని మెట్రో స్టేషన్లలో ఈ స్టీల్ గ్రిల్స్ అందుబాటులోకి రానున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.ప్రయాణికులకు భద్రత కోసం హైదరాబాద్ మెట్రో రైల్ కార్పొరేషన్.. అనేక చర్యలు చేపడుతోంది. నిత్యం ఆఫీసులు, స్కూళ్లు, కాలేజీలు, ఇతర పనుల కోసం మెట్రోలో ప్రయాణించేవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది.ఈ నేపథ్యంలోనే రద్దీ సమయా ల్లో మెట్రో స్టేషన్లు.. ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి. నిత్యం మెట్రో రైళ్లలో లక్షలాది మంది ప్రయాణిస్తున్నారు.

దీంతో కాలు పెట్టడానికి కూడా వీలు లేకుండా స్టేషన్లు, ప్లాట్‌ఫామ్‌లు నిండిపోతు న్నాయి. దీంతో ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా మెట్రో అధికారులు చూస్తున్నారుఇక మెట్రో రైలు వచ్చే సమయంలో ప్లాట్‌ఫామ్‌పైకి వస్తున్న ప్రయాణికుల మధ్య తోపులాటలు చోటు చేసుకుంటుండటంతో.. వారు రైలు పట్టాలపై పడే ప్రమాదం ఉంది. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా మెట్రో అధికారులు ముందుగానే అలర్ట్ అవుతున్నారు. మెట్రో ప్లాట్‌ఫామ్‌లపై స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మెట్రో రైలు డోర్ల వద్ద కాకుండా కోచ్‌ల పొడవునా.. ప్లాట్‌ఫామ్‌పై ఈ ఉక్కు కంచెను ఏర్పాటు చేయనున్నారు.మొదట కొన్ని స్టేషన్లలో ఈ స్టీల్ గ్రిల్స్‌ను ఏర్పాటు చేసి.. అవి ఏ రకంగా పనిచేస్తున్నాయో చూసి..

ఆ తర్వాత క్రమంగా మిగిలిన స్టేషన్లకు విస్తరించాలని భావిస్తున్నారు. వచ్చే రెండున్నర సంవత్సరాల్లో నగరవ్యాప్తంగా అన్ని స్టేషన్లలోనూ ఈ స్టీల్ గ్రిల్స్ తీసుకురావాలని యోచిస్తున్నారు.

అయితే ఈ స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు చేయడం పట్ల ప్రయాణికులు, నెటిజన్ల నుంచి భిన్న స్వరాలు వినిపిస్తు న్నాయి. మెట్రో రైలు వద్ద గ్రిల్స్ ఏర్పాటు చేయడం వల్ల.. తోపులాటలు జరిగినా ప్రయాణికులు పట్టాలపై పడి ప్రాణాలు కోల్పోవడం, గాయాల పాలు కాకుండా ఉంటుందని కొందరు పే ర్కొంటున్నారు.

మినిట్‌మ్యాన్-3 క్షిపణి..

శక్తిమంతమైన క్షిపణిని పరీక్షించిన అమెరికా

కాలిఫోర్నియా: అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ, అమెరికా తన అణు సామర్థ్యాన్ని మరోసారి ప్రపంచానికి చాటిచెప్పింది. కాలిఫోర్నియాలోని వాండెన్‌బర్గ్ స్పేస్ ఫోర్స్ బేస్ నుంచి నవంబర్ 5న 'మినిట్‌మ్యాన్-3' అనే ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది. ఇది కేవలం ఆయుధ వ్యవస్థల విశ్వసనీయతను అంచనా వేయడానికి చేపట్టిన రొటీన్ పరీక్ష అని అధికారులు ప్రకటించినప్పటికీ, దీని వెనుక బలమైన వ్యూహాత్మక కారణాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. యూఎస్ ఎయిర్ ఫోర్స్ గ్లోబల్ స్ట్రైక్ కమాండ్ ఈ ప్రయోగాన్ని ధ్రువీకరించింది.

ఈ క్షిపణి సుమారు 7,500 కిలోమీటర్లు ప్రయాణించి, పసిఫిక్ మహాసముద్రంలోని మార్షల్ దీవుల సమీపంలో ఉన్న రోనాల్డ్ రీగన్ బాలిస్టిక్ మిస్సైల్ డిఫెన్స్ టెస్ట్ సైట్‌లోని లక్ష్యాన్ని కచ్చితత్వంతో ఛేదించిందని అధికారులు తెలిపారు. ఇది కేవలం వ్యవస్థల పనితీరు, వేగం, కచ్చితత్వాన్ని అంచనా వేయడానికి చేపట్టిన రొటీన్ పరీక్ష అని,ఇందులో ఎలాంటి అణు వార్‌హెడ్‌లు ఉపయోగించలేదని పెంటగాన్ స్పష్టం చేసింది. రష్యా, చైనా, పాకిస్థాన్ వంటి దేశాలు అణు పరీక్షలు నిర్వహిస్తున్నాయని, ఈ పోటీలో అమెరికా వెనుకబడకూడదన్న ఉద్దేశంతో అధ్యక్షుడు ట్రంప్ ఈ పరీక్షలకు ఆదేశించినట్లు తెలుస్తోంది. ఎలాంటి పేలుడు పదార్థాలతో కూడిన అణు పరీక్షలు నిర్వహించ బోమని అమెరికా ఇంధన శాఖ స్పష్టం చేసినప్పటికీ, ఈ ప్రయోగం ప్రచ్ఛన్నయుద్ధ కాలం నాటి అణు పోటీని గుర్తుచేస్తోందని నిపుణులు అంటున్నారు.మినిట్‌మ్యాన్-3 అమెరికా అమ్ములపొదిలో అత్యంత పురాతనమైన, భూమి నుంచి ప్రయోగించే ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి. 1970ల నుంచి ఇది సేవలో ఉంది. నిమిషం వ్యవధిలోనే ప్రయోగించ గలదు కాబట్టే దీనికి ఆ పేరు వచ్చింది. ఇది సుమారు 13,000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను కూడా ఛేదించగలదు. ప్రస్తుతం అమెరికా వద్ద ఇలాంటివి 400 క్షిపణులు ఉన్నాయి. 2030 నాటికి వీటి స్థానంలో కొత్త క్షిపణులను ప్రవేశపెట్టాలని అమెరికా యోచిస్తోం ది.ఈ ప్రయోగం అణ్వాయుధాల భయానక విధ్వంసాన్ని మరోసారి గుర్తుచేస్తోంది. ప్రస్తుతం అమెరికా వద్ద ఉన్న అత్యంత శక్తిమంతమైన %దీ%83 అణు బాంబు సామర్థ్యం 1.2 మెగాటన్నులు. అంటే హిరోషిమా బాంబు కంటే 80 రెట్లు ఎక్కువ. ఇదిఒక నగరంపై పడితే 10-15కిలోమీటర్ల పరిధిలోని ప్రతిదీ బూడిదై పోతుంది. ఇటీవల, ప్రపంచాన్ని 150 సార్లు నాశనం చేయగల అణ్వాయుధాలు తమ వద్ద ఉన్నాయని అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. నిపుణుల అంచనా ప్రకారం, నాగరికతను నాశనం చేయడానికి 100-400 అణు వార్‌హెడ్‌లు చాలు. ఈ నేపథ్యంలో, మినిట్‌మ్యాన్-3 వంటి పరీక్షలు ఒకవైపు అమెరికా సైనిక సన్నద్ధతను చాటుకోవడానికే కాకుండా, ప్రత్యర్థి దేశాలకు ఒక హెచ్చరికగా కూడా ఉపయోగపడతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.



చలికాలంలో కొబ్బరి నీళ్లు తాగొచ్చా..?

కొబ్బరి నీరు విటమిన్లు, ఖనిజాలు, ఎలక్ట్రోలైట్లతో నిండిన సహజ పానీయం. ఇది శీతాకాలంలో రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది, శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. చర్మానికి తేమను అందిస్తుంది. చలికాలంలో గది ఉష్ణోగ్రత వద్ద కొబ్బరి నీటిని మధ్యాహ్నం వేళ తీసుకోవడం మంచిది. కొబ్బరి నీరు విటమిన్లు, ఖనిజాలు, ఎలక్ట్రోలైట్లతో నిండిన సహజ పానీయం. ఇది మనలో ఉత్తేజాన్ని నింపడమే కాకుండా, శీతాకాలంలో ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తుంది. కొబ్బరి నీళ్లలో ఉండే ముఖ్యమైన ఖనిజాలు ఈ చలికాలంలో రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. శీతాకాలంలో కొబ్బరి నీళ్లు తాగేటప్పుడు కొన్ని విషయాలు గుర్తుంచుకోవాలి. ఉదయం కంటే మధ్యాహ్నం, సూర్యకాంతి ఉన్న సమయంలో తాగడం మంచిది. కొబ్బరి నీళ్లను ఫ్రిజ్‌లో పెట్టకుండా గది ఉష్ణోగ్రత వద్ద తాగాలి. ఇలా చేయడం వల్ల జలుబు, దగ్గు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. చలికాలంలో దాహం తక్కువగా ఉన్నప్పటికీ, కొబ్బరి నీళ్లు శరీరానికి అవసరమైన హైడ్రేషన్, ఎలక్ట్రోలైట్లు అందిస్తాయి.

ఎల్లెడలా ప్రేమైక సౌందర్యం..



ప్రేమంటే.. ఓ మధురానుభూతి. పసిపిల్లల నవ్వంత స్వచ్ఛమైనది. గులాబీ రేకంత మృదువైనది. సెలయేరు వంపుల సొగసైనది. బిడ్డను లాలించే తల్లి ఎల్లలు లేని ప్రేమైకమూర్తిని ప్రతిబింబిస్తుంది. భార్యాభర్తల అన్యోన్యతలో గొప్ప ప్రేమ సామ్రాజ్యమే సందడి చేస్తుంది. ప్రేయసీ ప్రియుల ప్రేమలో అద్భుత సౌందర్యం తాండవిస్తుంది. ప్రేమని ఎన్ని వర్ణాలుగా వర్ణించగలం? ఇన్నని కొలమానం లేని తత్వం ప్రేమతత్వం. కాలాలు మారినా, తరాలు మారుతున్నా మారనిది ప్రేమ భావన. సామ్రాజ్యాలు అంతరించినా, రాణీవాసాలు కనుమరుగైనా శాశ్వతంగా నిలిచిపోయింది ప్రేమే. ప్రేమ లేని ప్రపంచమే ఉండదు. మానవత్వం, దయాగుణం, సేవాతత్పరత.. పేరేదైనా.. ప్రేమే అన్నింటికీ మూలం. మనిషి సంఘజీవి. సమాజం మనకు ఎన్నో నేర్పిస్తుంది. కష్టసుఖాలను పరిచయం చేస్తుంది. గెలుపు ఓటములను అనుభవించమంటుంది. లాభనష్టాలను చవిచూపిస్తుంది. ఎక్కడా తొణకకుండా, బెణకకుండా, తడబడకుండా నిలబడాలంటే, మన మీద మనకుండే నమ్మకమనే ప్రేమే ఏకైక సాధనమని తెలియజేస్తుంది.ప్రేమ నిండిన హృదయంతో ఆలోచిస్తే.. నిండైన ఆత్మవిశ్వాసం తోడవుతుంది. తద్వారా ఏ క్లిష్ట సమస్య అయినా ఎదుర్కొనే సామర్థ్యం వస్తుంది. ప్రేమ భావన యువతీ యువకులకే పరిమితమైంది కాదు. అమ్మ ఒడి నుండే ప్రేమ పాఠాలు మొదలవుతాయి. అలిగితే బుజ్జగించడం, కోపం వస్తే నవ్వించడం, చిరాకు పడితే సముదాయించడం, దు:ఖం వస్తే ఓదార్చడం, సంతోషపడితే భుజం తట్టడం ? ఇవన్నీ ప్రేమను ప్రేమగా వ్యక్తీకరించే రూపాలే! బలవంతంతో ప్రేమ ఉద్భవించదు. అది స్వార్థానికి ప్రతీక అవుతుంది. అవకాశవాదం ప్రేమ కాదు. ఆశావాదం ప్రేమ. ప్రేమ నిండిన హృదయాలన్నీ ప్రేమనే పంచుతాయి. రాగద్వేషాలకు అతీతమైన ప్రేమ అందరిలో దాగుంది. ప్రేమించడం, ప్రేమించబడడం ప్రేమ కాదు. ప్రేమతో మసలుకోవడమే ప్రేమ. వాంఛ కలగడం ప్రేమ కాదు. వంచన లేకుండా మసలుకోవడం ప్రేమ. ఆస్తులు, అంతస్తులతో పని లేకుండా, కులమతాల భేదం చూపకుండా సమ భావంతో మసలుకోవడమే ప్రేమ గుణం. ధనిక, బీద తారతమ్యాలు పట్టించుకోకుండా స్నేహంతో మెలగడమే ప్రేమ తత్వం. మనిషిని మనిషిగా గుర్తించడం ప్రేమ లక్షణం. అందం, ఐశ్వర్యం, హంగు, ఆర్భాటంలో ప్రేమ కనబడదు. ఆప్యాయతలో నిండిపోయేదే ప్రేమ. మనసు గాయాలను మెలిపెట్టేది ప్రేమ అనిపించుకోదు. గాయపడిన మనసుకు సాంత్వన ఇవ్వడమే నిజమైన ప్రేమ. అమ్మానాన్న, అక్కాచెల్లి, అన్నాతమ్ముడు, ఆలుమగలు అందరిలోనూ ప్రేమే. ప్రియురాలి చిరునవ్వులోనే ప్రియుడి ప్రేమ దాగుంటుంది. ఎదుగుతున్న బుజ్జాయిని చూసి మురిసిపోయే తల్లిలో ప్రేమ కనపడుతుంది. వృద్ధిలోకొచ్చిన బిడ్డలను చూసి ఆనందించే ప్రతి అమ్మానాన్నలో ఉప్పొంగిన ప్రేమే కనిపిస్తుంది. విద్యార్థుల ఉన్నతికి గర్వపడే ఉపాధ్యాయుడిలో నిండైన ప్రేమ దాగుంటుంది.

బహుమతులతో ప్రేమ పొందడం కష్టసాధ్యం. భరోసా ఇవ్వడంతోనే ప్రేమను సాధించగలం. ప్రేమంటే అనుభూతి చెందడం. సాటి వారికి తోడు నిలవాలనే తపన ప్రేమ నుంచే పుడుతుంది. లేని వారికి పంచిపెట్టాలనే ఆలోచన ప్రేమతోనే సాధ్యపడుతుంది. ధనం పోగేసుకోవడం, ఆస్తులు సంపాదించుకోవడం కోసం చేస్తున్న పరుగులో నిజమైన ప్రేమను దాచేస్తున్నాం.

చుట్టుపక్కల వారిని ఆప్యాయంగా పలకరించడం మానేస్తున్నాం. బంధుమిత్రులతో బంధాలను కొనసాగించలేకపోతున్నాం. ప్రేమకు ఎన్ని వేల భాష్యాలో.. కవుల సృజనలో వెల్లువెత్తిన ప్రేమ సముద్రమంత విస్తారమైనది. రచనల్లో విరబూసిన ప్రేమ విశ్వమంత విశాలమైనది. కరుణ నిండిన ప్రేమ మూర్తులు ఈ జగతినంతా ప్రేమైక సౌందర్యంతో ముంచెత్తారు. భవిష్యత్తు లక్ష్యాలను ప్రేమించడం మొదలుపెడితేనే విజయం దగ్గరవుతుంది. అసాధ్యాలను సుసాధ్యాలు చేసే శక్తి ప్రేమకే ఉంది. ప్రేమతో మసలుకోండి.. ప్రేమతో మెలగండి.

చల్దులారగిద్దాం!



ఒకప్పుడు మన పెద్దలు అల్పాహారానికి బదులు చల్దినే తినేవాళ్లు. శ్రీకృష్ణుడు గోపబాలురతో కలిసి చలువ అన్నం, ఇతర పదార్థాలను తినే ఘట్టం 'చల్దులారగించుట' పేరిట పాఠ్యపుస్తకాల్లో చేరింది. నిన్నటి అన్నాన్ని పెరుగు తదితర పదార్థాలతో కలిపి తినేందుకు సిద్ధం చేస్తే దాన్నే చల్ది అన్నం, చద్ది అన్నం అంటాం. మన దగ్గరే కాదు, తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఒడిశా ప్రాంతాల్లోనూ దీన్ని చేసుకుంటారు. అయితే చేసే విధానాల్లో కొద్ది కొద్ది తేడాలున్నాయి. ఎలా చేసినా సరే, శరీరాన్ని చల్లబరిచి, సత్తువనిచ్చే చల్ది అన్నం వేసవిలో అమిత ఆరోగ్య ప్రదాయినిగా పని చేస్తుంది. ప్రొబయాటిక్ లక్షణాలూ పుష్కలంగా ఉన్న ఈ తరహా అన్నాలు ఇప్పుడు కార్పొరేట్ డైట్‌లోనూ భాగమైపోయాయి. మరి మండుటెండల్లో మల్లెపువ్వులా చల్లగా ఉండేందుకు మనమూ ఈ అన్నాలను చేసుకుని తిందామా!

1 చద్దన్నం: తెలుగు రాష్ట్రాల్లో చద్దన్నం లేదా గంజి అన్నంగా పిలిచే ఇది అచ్చమైన ప్రొ బయాటిక్ ఆహారం. కడుపులో ఉండే మంచి బ్యాక్టీరియాకు మేలు చేయడమే కాకుండా, శరీరానికి చలవ చేసే స్వభావం కలిగి ఉంటుంది. ఎప్పుడు తిన్నా బలవర్ధకమే అయిన ఈ ఆహారం ఎండకాలం పొద్దునపూట తినడం మరింత శ్రేయస్కరం. ఎలా చేయాలి?: రాత్రి మిగిలిన అన్నం ఒక గిన్నెలో (మట్టిముంత అయితే మరీ మంచిది) తీసుకుని గడ్డలు లేకుండా మెత్తగా కలపాలి. తర్వాత ఓ మోస్తరు గిన్నె అన్నానికి ఒక పెద్ద గ్లాసుడు నీళ్లను తీసుకుని అందులో పోయాలి. కొందరు ఇక్కడ వేడినీటిని పోస్తారు. ఏదైనా ఫర్వాలేదు. అంతే మోతాదులో అంటే దాదాపు అన్నం మునిగేలా కాచిన పాలు పోయాలి. ఇవి కాస్త గోరువెచ్చగా అనిపించినప్పుడు ఓ స్పూను పెరుగును వేసి కలియబెట్టాలి. కాస్త పెద్ద ముక్కలుగా తరుక్కున్న ఉల్లిపాయలు, కడిగిన పచ్చిమిరపకాయలు కూడా అందులో వేసి మూతబెట్టాలి. తెల్లవారాక అన్నాన్ని బాగా కలిపి, కాస్త ఉప్పు జోడించి, ఏదైనా ఊరగాయ నంచుకుని తింటే ఆహా.. అమృతం అనిపించేలాంటి రుచి వస్తుంది.

2 తరవాణి: తెలుగు రాష్ట్రాల్లో మరో సుప్రసిద్ధ చల్ది అన్నం తరవాణి. ఇది ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతంలో చేస్తారు. పకాలన్నం అని కూడా పిలుస్తారు. ఎండవేళ శరీరానికి చలవ చేయడమే కాదు, ఎంతో బలాన్నీ ఇస్తుంది.



కుండలాంటి మట్టిగిన్నె లేదా కాస్త పెద్దముంత కొని శ్రీరామ నవమి రోజున తరవాణి తయారీ ప్రారంభిస్తారు. జూన్‌లో బాగా వానలు పడే వరకూ ఇది కొనసాగుతుంది. ఆ రోజు కుదరకపోతే మరో మంచిరోజు చూసుకుని, నీళ్లలో నానబెట్టి తుడిచి పెట్టుకున్న కుండకు పసుపురాసి బొట్టు పెట్టి మొదలుపెడతారు.

తయారీ విధానం: ముందుగా ఒక గిన్నెడు గంజి ఒంపి పక్కకు పెట్టుకోవాలి. దాన్ని కుండలో పోసి, చల్లారిన అన్నం అందులో వేసుకొని మూత పెట్టుకోవాలి. ఈ కుండను గాలి తగిలే శుభ్రమైన ప్రదేశంలో ఉంచాలి. దీన్ని ఇలా మూడు రోజులపాటు వదిలేయాలి. అప్పుడు మూత తీసి చూస్తే పులిసిన ద్రవం ఉంటుంది అదే తరవాణి, అందులో ఉండే అన్నాన్ని తరవణ్నం అని పిలుస్తారు. ఇందులో ప్రొ బయాటిక్ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇలా మూడు రోజుల తర్వాత పై తేటను ఒంపుకుని అందులో కాస్త మజ్జిగ, ఉప్పు, దబ్బాకులు వేసి వేసవి పానీయంలా తాగుతారు. వడదెబ్బ తగలకుండా కాపాడుతుంది ఇది. ఈ పులిసిన అనాన్ని ఉప్పు, పచ్చడి, ఉల్లిగడ్డలు, పచ్చిమిరపకాయల ఆదరువుతో అల్పాహారంగా తీసుకుంటారు. అయితే ఈ కుండలోని పదార్థం వాడుకున్నాక చివర్లో కొంత మిగుల్చుతారు. అందులోనే ఆ రోజు వంపిన గంజి, మిగిలిన అన్నం వేస్తారు. అలా వారం, పది రోజులపాటు కొనసాగిస్తారు. తర్వాతే కుండ ఖాళీ చేసి బియ్యప్పిండిలాంటి వాటితో శుభ్రం చేసి, మళ్లీ గంజి అన్నం వేయడం మొదలు పెడతారు. అయితే తొలిరోజు వేసిన అన్నం చివరిరోజు దాకా పాడవకపోవడం ఇందులోని ప్రత్యేకత. కుండకడిగే రోజు అందులోని పదార్థాన్ని కాస్త పక్కకు పెట్టి, కడిగిన కుండలో దాన్ని వేసి, మళ్లీ ఆ రోజు గంజి, అన్నం కలుపుతారు. 3 నీరాహారం: చద్దన్నం తరహాలోనే తమిళనాడు, కేరళ ప్రాంతంలో నీరాహారంను చేసుకుంటారు. అయితే ఇది మన అన్నంలా ఘనపదా ర్థంలా కాకుండా జావ తరహాలో ఉంటుంది. దీన్ని బియ్యం లేదా జొన్నలతో చేస్తారు.మనలాగే బాగా వేడి ఉండే ఆ రాష్ట్రాల్లోనూ చలవ కోసం ఇలాంటి ఆహారాన్ని తీసుకుం టారు.అల్సర్లను తగ్గించే స్వభావం దీనికి ఉంటుందట. నిశినీర్, పులిచాతన్ని, సొరుతన్నిలాంటి రకరకాల పేర్లతో పిలుస్తారు. ఎలా చేస్తారంటే?: కొద్దిగా అనాన్ని ఒక గిన్నెలోకి తీసుకుని, అది మునిగేలా నీళ్లు పోసి మూతబెట్టి రాత్రంతా వదిలేయాలి. ఉదయం అయ్యాక నీళ్లలో ఉన్నఅన్నాన్ని మెత్తగా మెదిపి,సన్నగాతరిగిన కొత్తి మీర, కరివేపాకు, పచ్చిమిరపకాయలు, ఉల్లిగడ్డ ముక్కలు వేయాలి. కాస్త ఉప్పు కూడా వేసి, కొద్దిగా నీళ్లు పోసి చిలికిన పెరుగు లేదా చిక్కటి మజ్జిగను కూడా జోడించాలి. ఇప్పుడు పదార్థాలన్నీ అన్నానికి పట్టేలా చేతితో నలుపుతూ కలపాలి. పల్చగా ద్రవ రూపంలో ఉండే ఈ నీరాగా(హా)రాన్ని గ్లాసుల్లో పోసుకుని పొద్దునపూట తాగుతారు.

4 రైస్ కంజి: వేసవి తాపాన్ని తట్టుకునేందుకు శరీరాన్ని సిద్ధం చేసే మరో రకం చల్ది అన్నం రైస్ కంజి. దీన్ని ఎక్కువగా కేరళలో చేసుకుంటారు. ఒడిశా, తమిళనాడుల్లో కూడా ఇదే పేరుతో దాదాపు ఇదే తరహా చల్ది అన్నాన్ని తయారు చేసుకుని తింటుంటారు. ఇది అజీర్తి, ఎసిడిటీలాంటి వాటిని తగ్గించి కడుపులోని హానికారక పదార్థాలను బయటికి పంపించేందుకు సాయపడుతుంది.

చేస్తారిలా..: ముందురోజు మధ్యాహ్నం వండి పెట్టుకున్న అన్నాన్ని ఓ పెద్ద కప్పెడు.. మట్టిపాత్రలోకి తీసుకోవాలి. తర్వాత అందులో ఓ కప్పు మంచినీళు పోయాలి. రాత్రంతా%ొ% అంటే ఎనిమిది నుంచి పదిగంటల పాటు ఇలా వదిలేయాలి. ఈ సమయంలో అన్నం దాదాపు మొత్తం నీళ్లను పీల్చుకుంటుంది. ఇప్పుడు మట్టిపాత్రలో ఉన్న ఈ పదార్థాన్ని మిక్సీలో వేసి మరీ పేస్ట్ కాకుండా తిప్పాలి.

దాన్ని మరో గిన్నెలోకి మార్చుకుని కాస్త ఉప్పు, ఓ అరకప్పు గట్టి పెరుగు కలుపుకోవాలి. పొయ్యి మీద చిన్న మూకుడు పెట్టుకుని, కొద్దిగా కొబ్బరినూనె వేసి పోపు గింజలు చిటపటలాడాక, కాస్త ఇంగువ వేయాలి. అందులోనే సన్నగా తరిగిన కరివేపాకు, కొత్తిమీర, ఉల్లిగడ్డలు, పచ్చిమిరపకాయలు వేసి తురిమిన అల్లాన్ని జోడించాలి. రవ్వంత ఉప్పు కూడా వేశాక%ొ% ఈ పోపును ఇందాక మిక్సీ పట్టి పెట్టుకున్న మిశ్రమానికి కలుపుకొంటే రైస్ కంజీ సిద్ధమైనట్టే. ఆరు నెలల పిల్లలు మొదలు తొంభై ఏండ్ల పెద్దల దాకా ఎవరైనా దీన్ని హాయిగా తినొచ్చు. అల్పాహారంగానే కాదు, కొందరు మధ్యాహ్నం పూటా ఓ పట్టు పడతారు.

40 శాతానికి పైగా ఆహారానికే ఖర్చు



దేశంలో వర్షపాతం తగ్గుదల, వ్యవసాయ ఉత్పత్తి పడిపోవడం కారణంగా ఆహార ధరలు మళ్లీ పెరగొచ్చని రాయిటర్స్ సర్వేలో నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో వినియోగదారుల ధరల సూచీ (సిపిఐ) ఆధారిత రిటైల్ ద్రవ్యో ల్బణం 4.50 శాతానికి చేరే అవకాశముందని అంచనా వేశారు. 40 మంది ఆర్థిక నిపుణులతో నిర్వహించిన ఈ సర్వే ప్రకారం.. 4.38 శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం.. మరింత పెరగవచ్చని అంచనా. అధికారిక గణాంకాలను విడుదల చేయనున్నారు.

దేశవ్యాప్తంగా అసమాన వర్షపాతం లోటు వల్ల పంటల ఉత్పత్తి దెబ్బతినడం ఆహార ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని నిపుణులు పేర్కొన్నారు.

భారతీయ కుటుంబాలు తమ వ్యయంలో 40 శాతానికి పైగా ఆహారానికే ఖర్చు చేస్తున్నందున ఈ ధరల పెరుగుదల నేరుగా కుటుంబ బడ్జెట్‌పై ప్రభావం చూపుతుందని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ కనికా పస్రీచా తెలిపారు. అయితే ఆహారం, ఇంధనాన్ని మినహాయించినప్పటికీ ఇతర కీలక ద్రవ్యోల్బణం 4.08 శాతంగా ఉండే అవకాశం ఉందని అంచనా.

రిటైల్ ద్రవ్యోల్బణం వరుసగా రెండో నెల కూడా 4 శాతం కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. అయితే అది ఆర్‌బిఐ నిర్దేశించిన 2-6 శాతం పరిమితిలోనే కొనసాగుతోంది. దీంతో ఇటీవల జరిగిన ద్రవ్య విధాన సమీక్షలో ఆర్‌బిఐ కీలక రెపో రేటును యథాతథంగా కొనసాగించింది. ప్రతికూల వాతావరణ పరిస్థితులు, అంతర్జాతీయ ఇంధన మార్కెట్లలో అనిశ్చితి ద్రవ్యోల్బణానికి ప్రధాన ప్రమాదాలుగా ఆర్‌బిఐ పేర్కొనగా, దేశీయంగా ఇంధన ధరలు స్థిరంగా ఉండటం కొంత ఉపశమనంగా భావిస్తోంది.అధికారిక గణాంకాల ను విడుదల చేయనున్నారు. దేశవ్యాప్తంగా అసమాన వర్షపాతం లోటు వల్ల పంటల ఉత్పత్తి దెబ్బతినడం ఆహార ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని నిపుణులు పేర్కొన్నారు. భారతీయ కుటుంబాలు తమ వ్యయంలో 40 శాతానికి పైగా ఆహారానికే ఖర్చు చేస్తున్నందున ఈ ధరల పెరుగుదల నేరుగా కుటుంబ బడ్జెట్‌పై ప్రభావం చూపుతుందని యూనియ న్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ కనికా పస్రీచా తెలిపారు. మరోవైపు టోకు ధరల సూచీ (డబ్ల్యు పిఐ) ఆధారిత ద్రవ్యోల్బణం స్థాయి అయిన సుమారు 9.95 శాతం వద్దే కొనసాగవచ్చని అంచనా. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సగటు రిటైల్ ద్రవ్యోల్బణం 5.0 శాతంగా ఉండవచ్చని ఆర్‌బిఐ ఇప్పటికే తన అంచనాల్లో పేర్కొంది.

నేతన్నల ఇన్ స్టా బాట!



న్యూఢిల్లీ: దేశ రాజకీయాల్లో ఇప్పుడు గాలి మారింది. ఒకప్పుడు ప్రెస్ మీట్లు, కరపత్రాలతో సాగిన రాజకీయం.. ఆ తర్వాత ఫేస్‌బుక్ కథనాలు, ఎక్స్ వార్లకు మారింది. కానీ ఇప్పుడు ఆ పాత వేదికలన్నీ బామ్మల కాలం నాటి ముచ్చట్లుగా మారిపోయాయి. పొలిటికల్ లీడర్లంతా ఇప్పుడు హుటాహుటిన ఇన్‌స్టాగ్రామ్ బాట పడుతున్నారు. కారణం ఒక్కటే.. ఓటర్లలో నిశ్శబ్దంగా పెద్ద శక్తులుగా మారుతున్న జెన్ జీ ఎక్స్ ను సమాచారం తెలుసుకోవడానికి వాడుకుంటున్నారు. ఫేస్‌బుక్‌కు అసలు గుడ్ బై చెప్పేశారు. వారు రోజంతా పడికాపులు కాసేది కేవలం ఇన్‌స్టా రీల్స్, షార్ట్స్ లోనే. అందుకే ఇప్పుడు రాజకీయం నడవాలంటే కుడిచేతి బొటనవేలితో స్వైప్ చేసే రీల్స్ పవర్ కావాల్సిందేనని నేతలు డిసైడ్ అయ్యారు.విషయం ఎంత తీవ్రంగా ఉందంటే.. ఏకంగా ప్రధాని నరేంద్ర మోదీ కూడా జెన్ జీ భాషలోనే సంభాషించడానికి ఇన్‌స్టా వేదికగా ఫ్రంట్-కెమెరా సెల్ఫీ వీడియోలు , రీల్స్ పోస్ట్ చేయడం మొదలుపెట్టారు. 10.5 కోట్లకు పైగా ఫాలోవర్లతో డిజిటల్ స్పేస్‌లో ట్రెండ్ సెట్ చేస్తున్న ప్రధాని నుంచి మొదలుకొని, స్థానిక వార్డు మెంబర్ దాకా అందరూ ఇన్‌స్టా అల్గారిథమ్‌ను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. ట్విట్టర్ అనేది కేవలం ప్రెస్ రిలీజ్ పోస్ట్ చేసుకునే ఆఫీస్ బోర్డుగా మారిపోగా.. ప్రచారాన్ని, వ్యక్తిత్వాన్ని వైరల్ చేసుకోవడానికి ఇన్‌స్టాగ్రామ్ ఒకే ఒక్క అస్త్రంగా మారింది. యువతను ఆకట్టుకోవాలంటే వారి మైండ్ సెట్‌కు తగ్గట్టుగా కంటెంట్ ఇవ్వాలనే ఉద్దేశంతో పొలిటికల్ వార్ రూమ్‌లు కూడా ఇప్పుడు పిఆర్ ఏజెన్సీలతో రీల్స్ ప్రాజెక్టులు డిజైన్ చేయిస్తున్నాయి.దశాబ్దాలుగా పొడుగాటి పంచెలు, మైకులు పట్టుకుని ఐదు పేజీల మైక్ ఉపన్యాసాలు దంచేసే పాతతరం రాజకీయ నేతలకు.. ఈ 15 సెకన్ల రీల్స్ లాజిక్ అర్థం కాక చమటలు పడుతున్నాయి. జెన్ జీని మెప్పించడం కోసం కెమెరా ముందుకొచ్చి నిలబడటం, కుర్రాళ్లతో కలిసి ట్రెండింగ్ ఆడియోలకు హావభావాలు ఇవ్వడం, నేరుగా ఫోన్ వంక చూస్తూ హేయ్ గైస్ '' అని పలకరించడం.. పాపం మన పొలిటీషియన్లకు పెద్ద అగ్నిపరీక్షలా మారింది. సెల్ఫీ యాంగిల్ సరిగ్గా కుదరక, మాట్లాడే స్టైల్ మోతాదు మించడంతో అనేక మంది నేతల ప్రయోగాలు మిమార్స్ కి కడుపుబ్బ నవ్వించే డైలీ కంటెంట్‌గా మారిపోతున్నాయి.మరోవైపు ఇన్‌స్టాగ్రామ్ అల్గారిథమ్ చాలా విచిత్రమైనది. అక్కడ గంభీరమైన రాజకీయ ప్రసంగాలు చెల్లవు. జెన్ జీకి నచ్చే సరదా స్లాంగ్ , పాప్ కల్చర్ ట్రెండ్స్, కట్-షార్ట్ ఎడిటింగ్ లేకపోతే ఆ రీల్‌ను క్షణాల్లో పైకి నెట్టేస్తారు. దీంతో పొలిటికల్ పార్టీల సోషల్ మీడియా వింగ్స్.. తమ లీడర్లను ఇన్‌ఫ్లుయెన్సర్లు గా మార్చేందుకు తంటాలు పడుతున్నాయి. ఏ నాయకుడు ఏ బ్రాండ్ టీషర్ట్ వేసుకున్నారు, ఏ కాఫీ షాప్‌లో కూర్చున్నారు, యువతతో కలిసి ఎలాంటి ఫన్నీ కౌంటర్లు వేశారనే కట్-షాట్స్ కోసం ఏకంగా కెమెరా టీమ్‌లను వెంటబెట్టుకుని తిరుగుతున్నారు. నాన్-స్టాప్ పొలిటికల్ పోరాటాల కంటే రీల్స్‌కు వచ్చే లైకులు, కామెంట్లు, షేర్లే ఇప్పుడు నాయకుల పవర్‌ను కొలిచే కొలమానంగా మారాయి.ఓటు బ్యాంకు కోసం లీడర్లు పడే తిప్పలు ఇప్పుడు కేవలం వీధుల్లో పాదయాత్రలకే పరిమితం కాలేదు.. ఇన్‌స్టా స్క్రీన్ల పైకి చేరాయి. జెన్ జీ ఓటర్లను ఆకట్టుకోవడానికి అలవాటు లేని పనులు చేస్తూ, కుర్రాళ్ల ట్రెండ్స్‌ను అనుకరిస్తూ రాజకీయ నాయకులు పడుతున్న ఆర్గానిక్ అవస్థలు సామాజిక మాధ్యమాల్లో రక్తికట్టిస్తున్నాయి. ఎంత కష్టమొచ్చినా సరే.. ట్రెండింగ్ లో లేకపోతే రాజకీయంలో ఉనికికే ప్రమాదమని గుర్తించిన నేతలు, అలవాటు లేని ఈ ఇన్‌స్టా దారిలో కిందామీదా పడుతూ పయనించక తప్పడం లేదు!

కాళేశ్వరం భూ గర్భంలో సమస్యలు...?



కరీంనగర్: తెలంగాణలో రాజకీయంగా వివాదాస్పద అంశాల్లో ప్రతిష్టాత్మక కాళేశ్వరం ప్రాజెక్ట్ అతిముఖ్యమైనది. భారీ ఖర్చుతో నిర్మించిన ప్రాజెక్టుపై బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య మూడేళ్ల నుంచి మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ క్రమంలో కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి సంబంధించి మరో కీలక విషయం బయటపడింది. ఈ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, మరియు సుందిళ్ల బ్యారేజీల దిగువన భూగర్భంలో అనేక సాంకేతిక లోపాలు ఉన్నట్లు గ్రౌండ్ పెనట్రేటింగ్ రాడార్ పరీక్షలలో తేలింది. బ్యారేజీల కొన్ని వెంట్స్ (నీరు ప్రవహించే మార్గాలు) కింద ఖాళీ ప్రదేశాలు ఏర్పడి నీరు చేరడం (కేవిటీస్), పెద్ద పరిమాణంలో బోల్డర్లు, దెబ్బతిన్న రాతి పొరలు, రాళ్ల దిగువ భాగాన పూడిక పేరుకుపోవడం వంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. ఈ జియోఫిజికల్ పరిశీలనల ఆధారంగా పుణెలోని ప్రసిద్ధ కేంద్ర జల, విద్యుత్తు పరిశోధనా సంస్థ డైరెక్టరు సెల్వబాలన్ ఒక సమగ్ర నివేదికను తెలంగాణ నీటిపారుదల శాఖకు పంపారు. 3 బ్యారేజీలదిగువన సుమారు 30 మీటర్ల లోతు వరకు భూగర్భంలో ఉన్న పరిస్థితులు, సీపేజీ మార్గాలు, అనామలీస్ (భిన్నమైన పరిస్థితులు)ను అధ్యయనం చేయడానికి ఈ అధునాతన జీపీఆర్ పరీక్షలను సీడబ్ల్యూపీఆర్ఎస్ నిర్వహించింది. ఈ అధ్యయనంలో భాగముగా మూడు బ్యారేజీల్లోని మొత్తం 225 వెంట్లకు గాను 217 వెంట్స్ వద్ద క్షేత్రస్థాయి అధ్యయనాలు జరిగాయి. ఈ నివేదికలోని వివరాల ప్రకారం, మేడిగడ్డ బ్యారేజీలోని 7 వెంట్స్ దిగువన అత్యంత తీవ్రమైన అనామలీస్ నమోదయ్యాయి. కీలకమైన మేడిగడ్డలోని 7వ బ్లాక్‌కు చెందిన 17, 18, 19, 20, 21 వెంట్లలోనూ, 8వ బ్లాక్‌లోని 7వ వెంట్‌లోనూ, 5వ బ్లాక్‌లోని 35వ వెంట్‌లోనూ ఈ భూగర్భ లోపాలను గుర్తించినట్లు నివేదికలో తెలిపారు. ఇదే ప్రాజెక్టులోని అన్నారం బ్యారేజీలోని 5వ బ్లాక్‌లో ఉన్న 47వ వెంట్ ఎగువ భాగంలోనూ, సుందిళ్ల బ్యారేజీలో 25, 31, మరియు 53వ వెంట్స్ వద్ద ఎగువ, దిగువ ప్రాంతాలలో సమస్యలు ఉన్నట్లు తేలింది. ఈ 3 బ్యారేజీలలో కలిపి మొత్తం 11 వెంట్స్ కింద మాత్రమే ఎలాంటి సమస్యలు లేదా అనామలీస్ లేవని, మిగతా వాటిలో చిన్న సమస్యలు ఉన్నాయని నివేదికలో వెల్లడించినట్లు సమాచారం. మేడిగడ్డ వద్ద నీటి ఉధృత ప్రవాహాల కారణంగా ఇసుక కొట్టుకుపోయి, రాఫ్ట్ దిగువన పెద్ద ఎత్తున శూన్య ప్రాంతాలు ఏర్పడ్డాయి. 6 వెంట్స్ వద్ద పదికి పైగా విభిన్నమైన అనామలీస్ జోన్లను శాస్త్రవేత్తలు నమోదు చేశారు. ఇటువంటి పరిస్థితులు నీటి అంతర్గత సీపేజ్, పైపింగ్ వంటి ప్రమాదకర పరిణామాలకు దారితీసే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అయితే, జీపీఆర్ పరీక్షలు కేవలం భూగర్భ పరిస్థితులను అంచనా వేయడానికి మాత్రమే పరిమితమని, నేరుగా స్ట్రక్చరల్ లోపాలను ఇవి నిర్ధారించలేవని సీడబ్ల్యూపీఆర్ఎస్ స్పష్టం చేసింది. అందువల్ల పునరావాస లేదా మరమ్మతు పనులు ప్రారంభించే ముందు బోర్‌హోల్, కోర్ డ్రిల్లింగ్, ఎలక్ట్రికల్ రెసిస్టివిటీ టోమోగ్రఫీ వంటి ఇంజినీరింగ్ పరీక్షలు నిర్వహించడం అనివార్యమని సూచించింది.ప్రాజెక్టు బ్యారేజీల నిర్మాణ సమయంలో ముందస్తు భూగర్భ అన్వేషణ పరీక్షలు చేపట్టకపోవడం వల్లే ఈ సమస్యలు ముందుగా గుర్తించలేకపోయినట్లు ఇంజినీరింగ్ టీమ్ పేర్కొంది. తెలంగాణ ప్రభుత్వం ఈ నివేదికను బయటపెట్టడం గానీ, మంత్రులు, రాష్ట్ర ఇరిగేషన్ శాఖ అధికారులు గానీ కేంద్ర జల, విద్యుత్తు పరిశోధనా సంస్థ (సీడబ్ల్యూపీఆర్ఎస్) నివేదికపై స్పందిస్తే మరిన్ని విషయాలు బయిటకు వచ్చే అవకాశం ఉంది

ఇప్పుడు అదిలాబాద్ ఎయిర్ పోర్టు క్రెడిట్ వార్



అదిలాబాద్, : ఏపీలో భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ ప్రారంభం కాగా, దీనిపై కూటమి ప్రభుత్వం, వైఎస్సార్ సీపీ ఇది తమ ఘనతేనని క్లెయిమ్ చేస్తున్నాయి. తమ హయాంలోనే దాదాపు ఎయిర్ పోర్ట్ పనులు పూర్తికాగా, సీఎం చంద్రబాబు ఫినిషింగ్ వర్క్ పూర్తి చేశారని వైసీపీ అంటోంది. తాము ఏది సాధించినా క్రెడిట్ తమ ఖాతాలో వేసుకోవడం వైసీపీకి అలవాటు అయిందంటూ కూటమి నేతలు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ విషయంలోనూ క్రెడిట్ గేమ్ మొదలైంది. సాధించింది తామేనని బీజేపీ నేతలు చెబుతంటే, బీజం వేసింది తానేనని, మంజూరు చేసింది కాంగ్రెస్ పార్టీ అని మాజీ ఎంపీ సోయం బాపూరావు వ్యాఖ్యానించారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ మంజూరు, పనులకు అనుమతులపై మాజీ ఎంపీ సోయం బాపూరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదిలాబాద్ లో ఎయిర్ పోర్ట్ మంజూరు చేసింది కాంగ్రెస్ పార్టీనే అని, దానికి గతంలో బీజం వేసింది తానేనని అన్నారు. ఆదిలాబాద్ జిల్లా మావల మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు హాజరయ్యారు. ముందుగా గ్రామనికి చేరుకున్న నాయకులకు స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం పార్టీ బలోపేతం కోసం దిశా నిర్దేశం చేశారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్‌ను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని పార్టీ శ్రేణఉలకు పిలుపునిచ్చారు.మాజీ ఎంపీ సోయం బాపూరావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కృషితో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నాలతో ఆదిలాబాద్ జిల్లా కు ఎయిర్ పోర్ట్ మంజూరు అయ్యిందన్నారు. తాను ఎంపీగా ఉన్నప్పుడే ఆదిలాబాద్ జిల్లాకు విమానాశ్రయం కోసం అప్పటి కేంద్ర మంత్రులకు ప్రధానికి వినతిపత్రాలు ఇచ్చానని, అంటే ఈ ఎయిర్‌పోర్ట్ కోసం ముందస్తుగా బీజం వేసింది తానేనని గుర్తు చేశారు. దానికి సాక్షం బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. కానీ స్థానిక ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు తామే ఆదిలాబాద్ కు విమానాశ్రయం తెచ్చింది తామేనని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. తెలంగాణలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ చేస్తే స్థానిక ఎమ్మెల్యే శంకర్ తానే చేస్తున్నానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ రేషన్ కార్డులు ఇచ్చిందని, రైతులకు రుణమాఫీ చేసిందన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ప్రయాణం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని దీన్ని పార్టీ కార్యకర్తలు ప్రజల వద్దకు తీసుకెళ్లి వివరించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యేను ఓడగొట్టడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కార్యకర్తలు సైనికుల్లా పని చెయ్యాలని పిలుపునిచ్చారు.

రేవంత్ బాటలో డీకే...!



బెంగళూరు, :ఎన్నికల సమయంలో వేసే రాజకీయ ఎత్తుగడలు, విమర్శలు వేరని.. రాష్ట్ర అభివృద్ధి, పరిపాలన విషయానికి వచ్చేసరికి కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయడమే నిజమైన రాజధర్మమని కర్ణాటక ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ నిరూపించారు. శనివారం మైసూరులోని రామకృష్ణ విద్యాలయ ప్రాంగణంలో ప్రతిష్టాత్మక వివేకనంద స్మారక యూత్ సెంటర్ ప్రారంభోత్సవంలో ప్రధాని నరేంద్ర మోదీతో వేదిక పంచుకున్న డికేఎస్, సభాముఖంగా ప్రధానిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా వైరల్ అయ్యాయి.“మా ప్రధాని మోదీ ఈ చారిత్రాత్మక వేదికకు రావడం చాలా గర్వకారణం” అని కొనియాడారు. “రాష్ట్ర అభివృద్ధి విషయంలో మొత్తం కర్ణాటక మీతో నిలబడుతుంది. మనం అంతా కలిసి పనిచేద్దాం. కర్ణాటక అభివృద్ధి చెందితేనే దేశం కూడా వృద్ధి చెందుతుంది. సహకార సమాఖ్య స్ఫూర్తితో కర్ణాటకకు విశాల హృదయంతో సహాయం అందించి, ఆదుకోవాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేస్తున్నాను” అని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా, తనకు మాట్లాడేందుకు కేవలం ఐదు నిమిషాల సమయం మాత్రమే ఉందని, ప్రధాని మోదీ దేశ ప్రజలకు ఇచ్చే సందేశం చాలా కీలకమైనదని, కాబట్టి తన సమయాన్ని వృథా చేయబోనంటూ ఆయన వేదికపై గౌరవప్రదంగా ప్రసంగాన్ని ముగించడం, ఆ తర్వాత ప్రధాని మోదీ ? డికేఎస్ ఒకరి చేయి ఒకరు పట్టుకుని ఆప్యాయంగా నడుచుకుంటూ వెళ్లడం మీడియాలో హైలైట్ అయ్యింది.రాజకీయాల్లో సైద్ధాంతిక విభేదాలు, విమర్శలు సహజమే అయినప్పటికీ, అధికారంలోకి వచ్చాక కేంద్రంతో వైరం పెట్టుకుంటే నిధుల కేటాయింపులు, మౌలిక వసతుల ప్రాజెక్టులు దెబ్బతిని చివరికి రాష్ట్రానికే తీవ్ర నష్టం జరుగుతుందనే పచ్చి నిజాన్ని డి.కె. శివకుమార్ గుర్తించారు. కేవలం విమర్శలకే పరిమితం కాకుండా, కేంద్రంతో సత్సంబంధాలు నెరపుతూ రాష్ట్ర ప్రయోజనాలను నెరవేర్చుకోవడమే ఉత్తమ మార్గమని ఆయన భావించారు. రాజకీయ వేదికలపై ప్రత్యర్థులుగా పోరాడినా, పాలనా వ్యవస్థలోకి రాజకీయాలను తీసుకురాకూడదనే ఒక స్పష్టమైన దృక్పథాన్ని ఈ పరిణామం ద్వారా ఆయన చాటిచెప్పారు.సరిగ్గా ఇదే తరహా పరిణతి కూడిన వ్యూహంతోనే తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కూడా మొదటి నుంచి పయనిస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రేవంత్ రెడ్డి ప్రత్యక్ష రాజకీయ విమర్శలను పక్కనపెట్టి, రాష్ట్ర ప్రగతి , మెట్రో విస్తరణ, మూసీ పునరుజ్జీవనం, బడ్జెట్ నిధుల కోసం ప్రధాని మోదీని, కేంద్ర మంత్రులను పలుమార్లు కలసి వినతులు అందించారు. కేంద్రంతో మేము యుద్ధం చేయం.. రచ్చ చేయం.. కలసి పనిచేసి రాష్ట్రానికి రావాల్సిన హక్కులను సాధించుకుంటాం అనే ముక్కుసూటి పాలసీని రేవంత్ పాటించారు. ఇప్పుడు కర్ణాటకలో డి.కె. శివకుమార్ కూడా అదే రేవంత్ మోడల్‌ను అనుసరిస్తూ, పరిపాలనకు-రాజకీయాలకు మధ్య గీత గీసి ముందుకు సాగడం దక్షిణాది కాంగ్రెస్ పాలనలో సరికొత్త రాజకీయ సంస్కృతికి అద్దం పడుతోంది.

రంగనాథ్‌ను తప్పిస్తారా?

హైదరాబాద్ : హైదరాబాద్‌లో చెరువులు, ప్రభుత్వ భూముల ఆక్రమణల తొలగింపు లక్ష్యంగా ఏర్పాటైన హైడ్రా చుట్టూ న్యాయపరమైన ముళ్లకంప అల్లుకుంటోంది. కేవలం ఒక్క రోజు వ్యవధిలోనే లేదా ఒకరి తర్వాత ఒకరుగా ఏకంగా ముగ్గురు హైకోర్టు న్యాయమూర్తులు ఈ ఏజెన్సీ తీరుపై, దాని అధిపతి ఐపీఎస్ అధికారి ఎ.వి. రంగనాథ్ వైఖరిపై తీవ్రస్థాయిలో అభ్యంతరం వ్యక్తం చేయడం రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తోంది. బుల్డోజర్ సంస్కృతి, ముందస్తు నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలకు దిగడం, కోర్టు ఆదేశాలను బేఖాతరు చేయడం వంటి చర్యలపై న్యాయస్థానం చేసిన ఘాటు వ్యాఖ్యలు హైడ్రా భవిష్యత్తును ప్రశ్నార్థకంలోకి నెట్టాయి. లోతుకుంట భూ వివాదానికి సంబంధించిన కోర్టు ధిక్కరణ కేసులో రంగనాథ్‌ను వెంటనే పదవి నుంచి తప్పించాలని ప్రభుత్వాన్ని హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశించినంది. హైడ్రాను పౌరాణిక రాక్షస మృగంతో పోల్చిన న్యాయమూర్తి, తమను తాము సూపర్ కాప్స్ గా భావించుకోవడం చెల్లదని స్పష్టం చేశారు. కేవలం ఈ ఒక్క బెంచ్ మాత్రమే కాకుండా, ఇతర న్యాయమూర్తులు కూడా వేర్వేరు పిటిషన్లపై విచారణ సందర్భంగా నోటీసులు ఇవ్వకుండా చేపడుతున్న ఆకస్మిక చర్యలను, విచారణాధికారాల అతిక్రమణను తీవ్రంగా తప్పుబట్టారు. స్వయంగా కమిషనర్ రంగనాథ్ దాదాపు 62 కోర్టు ధిక్కరణ కేసుల్లో నిందితుడిగా ఉండటం న్యాయవ్యవస్థ తీవ్రంగా పరిగణించిన అంశంగా మారింది. హైడ్రా చేపట్టిన ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన డ్రీమ్ ప్రాజెక్టుగా, బ్రాండ్ హైదరాబాద్ పునరుద్ధరణగా ప్రచారం చేసుకున్నారు. ప్రారంభంలో ప్రజల నుంచి, పర్యావరణ వేత్తల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభించినప్పటికీ, రోజువారీ కార్యకలాపాల్లో చట్టబద్ధమైన ప్రక్రియను పాటించకపోవడమే ప్రస్తుతం ఏజెన్సీకి గొడ్డలిపెట్టుగా మారింది. ప్రతిపక్షాల విమర్శల కంటే కూడా, న్యాయస్థానాలు వరుసగా ఇస్తున్న ప్రతికూల తీర్పులు, వ్యాఖ్యలు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రాజకీయంగా, పాలనాపరంగా పెద్ద సవాలుగా పరిణమించాయిహైకోర్టు ఏకంగా సీఎస్‌ను ఉద్దేశించి న్యాయసమ్మతమైన ఆదేశాలను గౌరవించే అధికారిని నియమించండి అని స్పష్టమైన సూచన చేయడంతో ఇప్పుడు బంతి రేవంత్ రెడ్డి కోర్టులోకి చేరింది. కోర్టు ఆదేశాలను బేఖాతరు చేసి రంగనాథ్‌ను అదే పోస్టులో కొనసాగిస్తే, అది ప్రభుత్వం , న్యాయవ్యవస్థ మధ్య మరింత ఘర్షణ వాతావరణానికి దారితీసే ప్రమాదం ఉంది. అంతేకాకుండా, ప్రభుత్వం ఆశించిన హైడ్రా అసలు లక్ష్యం పక్కదారి పట్టి, కేవలం చట్టవిరుద్ధమైన ఏజెన్సీగా ముద్రపడే ప్రమాదముంది. ఈ పరిణామాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరితగతిన నిర్ణయం తీసుకునే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఎ.వి. రంగనాథ్‌ను హైడ్రా కమిషనర్ బాధ్యతల నుంచి తప్పించి, మరొక అధికారికి బాధ్యతలు అప్పగించడం ద్వారా కోర్టు ఆదేశాలను గౌరవించినట్లవుతుందని, అలాగే ఏజెన్సీపై పడిన మరకను చెరిపేసి చట్ట పరిధిలోనే ఆక్రమణలపై చర్యలు కొనసాగించవచ్చని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. రాబోయే రెండు మూడు రోజుల్లో హైడ్రా నాయకత్వ మార్పుపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. రంగనాథ్ పనులకు ఫుల్ పబ్లిసిటీ హైదరాబాద్ నగరంలో చెరువుల పరిరక్షణ, ఆక్రమణల తొలగింపు లక్ష్యంగా ఏర్పాటైన హైడ్రా చేపట్టిన సంస్కరణల సత్ఫలితాలు ఇప్పుడు క్షేత్రస్థాయిలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఒకప్పుడు దుర్గంధంతో అలమటిస్తూ, ఆక్రమణల కోరల్లో చిక్కుకుని మురుగు నీటి కుంటలా మారిన ఉప్పల్ నల్లచెరువు'.. నేడు కన్నులపండువగా, ఆహ్లాదకరమైన వాతావరణంతో పునరుజ్జీవం పోసుకుంది. చెరువును ఆధునీకరించి, సుందరీకరించిన తీరుపై ఉప్పల్ నివాసితులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజల నుంచి హైడ్రా కమిషనర్ రంగనాథ్ , సిబ్బందిపై ప్రశంసల వర్షం కురుస్తోంది.కొన్నేళ్లుగా నల్లచెరువు పరివాహక ప్రాంతాల్లో భవన నిర్మాణ వ్యర్థాలు వేయడం, ప్లాస్టిక్ చెత్తతో నింపేయడం, అక్రమ నిర్మాణాలు వెలియడంతో చెరువు తన ఆస్తిత్వాన్ని కోల్పోయే స్థితికి చేరింది. వర్షం వస్తే చాలు పరిసర కాలనీలైన పీఏసీఎస్ కాలనీ, ఉప్పల్ ప్రధాన రహదారులు జలమయమయ్యేవి. ఈ పరిస్థితిని తీవ్రంగా పరిగణించిన హైడ్రా, జీహెచ్ఎంసీతో కలిసి సమగ్ర కార్యాచరణను చేపట్టింది. చెరువు పరిధిలోని అక్రమ నిర్మాణాలను తొలగించడమే కాకుండా, టన్నుల కొద్దీ పూడిక, చెత్తాచెదారాన్ని స్వల్పకాలంలోనే తొలగించి చెరువు నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచింది. చెరువులోకి మురుగునీరు నేరుగా చేరకుండా డైవర్షన్ ఛానెళ్లను ఏర్పాటు చేసి, గుర్రపుడెక్కను పూర్తిగా తొలగించారు. చెరువు కట్టను బలపరిచి దాని చుట్టూ వాకింగ్ ట్రాక్, విద్యుత్ దీపాలు, సందర్శకుల కోసం సుందరమైన బెంచీలు, పచ్చదనంతో కూడిన ల్యాండ్‌స్కేపింగ్‌ను తీర్చిదిద్దారు. సాయంత్రం వేళల్లో ఉప్పల్ వాసులు, చిన్నారులు, వృద్ధులు ప్రశాంతంగా గడిపేందుకు ఈ ప్రాంతం ఒక అద్భుతమైన వాకింగ్ అండ్ రీక్రియేషన్ స్పాట్ గా రూపాంతరం చెందింది.హైడ్రా పనుల పుణ్యమా అని దుర్గంధం, దోమల బెడద నుంచి విముక్తి లభించిందని, ఆస్తి విలువలు కూడా పెరిగాయని స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా చెరువు బిఫోర్ ? ఆఫ్టర్ వీడియోలు, ఫోటోలు విపరీతంగా వైరల్ అవుతున్నాయి. కేవలం కూల్చివేతలకే పరిమితం కాకుండా.. ప్రజాధనం వృథా కాకుండా చెరువులను పునరుద్ధరించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో హైడ్రా తన ప్రత్యేక ముద్రను వేసిందని నెటిజన్లు, ఉప్పల్ వాసులు కొనియాడుతున్నారు.

విద్యా వ్యవస్థ అంత దారుణమా?



హైదరాబాద్: మన రాష్ట్రంలో ప్రతి సంవత్సరం సుమారు లక్షా పదివేల మంది విద్యార్థులు వివిధ ఇంజినీరింగ్ కళాశాలల నుంచి పట్టాలు పొందుతున్నారు. కానీ ఈ పట్టాలు చేతపట్టుకుని బయటకు వస్తున్న యువతలో కేవలం పదిహేను శాతం మంది మాత్రమే పరిశ్రమల ప్రమాణాలకు సరిపోతున్నారు. మిగిలిన మెజారిటీ విద్యార్థులు కనీసం ప్రాథమిక కోడింగ్ లేదా కమ్యూనికేషన్ నైపుణ్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల పరిస్థితిని ప్రస్తావిస్తూ కఠినమైన పదాలు వాడారు. గమనించాల్సిన విషయం ఏమిటంటే గతంలో కేసీఆర్ కూడా అసెంబ్లీలో ఇదే ఆందోళన వ్యక్తం చేశారు. ఇద్దరు నేతల మాటల శైలి వేరుగా ఉన్నప్పటికీ వారిద్దరి ఆవేదన వెనుక ఉన్న ప్రధాన కారణం మన విద్యావ్యవస్థలో నెలకొన్న తీవ్రమైన లోపమే.సాంకేతిక విద్య ఈ స్థాయికి దిగజారడానికి ప్రధాన కారణం విద్యావ్యవస్థ పూర్తిగా వ్యాపారమయం కావడమే. గత కొన్ని సంవత్సరాలుగా పుట్టగొడుగుల్లా వెలిసిన ప్రైవేట్ కళాశాలల్లో తగినంత మౌలిక వసతులు అసలే లేవు. ఆధునిక ప్రయోగశాలలు లేకపోవడం అలాగే అనుభవం ఉన్న నాణ్యమైన అధ్యాపకుల కొరత స్పష్టంగా కనిపిస్తోంది. ప్రపంచం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వైపు వేగంగా దూసుకుపోతుంటే చాలా కాలేజీలు ఇంకా కాలం చెల్లిన సిలబస్‌నే బోధిస్తున్నాయి. ప్రశ్నాపత్రాలు కేవలం పుస్తకాల్లోని విషయాలను గుడ్డిగా గుర్తుపెట్టుకుని రాసే రీతిలోనే ఉంటున్నాయి. దీనివల్ల విద్యార్థుల్లో నమన్యలను న్యయంగా వరిష్కరించే ధోరణి వూర్తిగా కరువవుతోంది.తల్లిదండ్రులు తమ కష్టపడిన సంపాదనతో పాటు ప్రభుత్వం నుంచి వచ్చే ఫీజు సాయాన్ని కలిపి లక్షల రూపాయలు వెచ్చిస్తున్నారు. పిల్లలను ఎంతో ప్రయాసపడి ఇంజినీరింగ్ చదివిస్తే డిగ్రీ పూర్తయ్యాక ప్రైవేట్ రంగానికి అవసరమైన నైపుణ్యాలు రావడం లేదు. దీనితో నిరుద్యోగ యువత తీవ్ర నైరాశ్యంలోకి వెళ్లిపోతూ చివరకు ప్రభుత్వ ఉద్యోగాల కోసం తీవ్రంగా ఒత్తిడి తెస్తున్నారు. ఇంజినీరింగ్ పాపైన కుర్రాడు కనీసం చిన్న ఉద్యోగానికైనా సరిగ్గా వెళ్లలేకపోతున్నాడనే ఆవేదన పాలకులలో స్పష్టంగా కనిపిస్తోంది. నాయకులు చేసిన తీవ్రమైన వ్యాఖ్యలలో ఎవరి మనోభావాలను కించపరచాలనే ఉద్దేశం లేదు. అక్కడ కనిపిస్తున్నది సమాజం ముందున్న ఒక స్పష్టమైన వాస్తవం.పరిశ్రమల అవసరాలకు తగ్గ ప్రాక్టికల్ నైపుణ్యాలు లేకపోవడం వల్ల యువత తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సరైన శిక్షణ లేని కారణంగా కనీసం ఒక చిన్న దరఖాస్తును కూడా సరిగ్గా రాయలేని స్థితిలో విద్యార్థులు బయటకు వస్తున్నారు. ఈ పరిస్థితిని మార్చడానికి కేవలం విమర్శలు సరిపోవు కానీ సరైన ప్రణాళికలు అవసరం. కాలేజీలు కేవలం మార్కులు అలాగే సర్టిఫికెట్లు ఇచ్చే యంత్రాలుగా మారడం వల్ల సమాజానికి ఒరిగేది ఏమీ లేదు. సాంకేతిక రంగంలో ప్రపంచంతో పోటీపడే అర్హతలను అందించేలా విద్యాప్రమాణాలు పూర్తిగా మారాలి. అప్పుడే యువతకు బంగారు భవిష్యత్తు లభిస్తుంది.ప్రస్తుత తరానికి అర్థమయ్యేలా సులభమైన మంచి తెలుగులో మన విద్యావ

బాలయ్య యాక్షన్ పీక్స్.. 'ఎన్‌బికె111' గ్లింప్స్ చూసేయండి..

నటసింహం నందమూరి బాలకృష్ణ అభిమానులు రకరకాల కార్యక్రమాలతో కోలాహలం చేస్తున్నారు. బాలయ్య చిన్నారులతో కలిసి తన పుట్టినరోజు జరుపుకున్నారు. అయితే బాలయ్య పుట్టినరోజు సందర్భంగా ఫ్యాన్స్‌కి ఓ సర్‌ప్రైజ్ వచ్చింది. బాలకృష్ణ, గోపిచంద్ మలినేని కలిసి మరో సినిమా చేస్తున్నారనే విషయం తెలిసిందే. ఈ కాంబోలో వచ్చిన 'వీరసింహా రెడ్డి' సినిమా బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. ఇప్పుడు మళ్లీ వీరిద్దరు కలిసి సినిమా చేస్తుండటంతో దానిపై అంచనాలు ఓ రేంజ్‌లో ఉన్నాయి. 'ఎన్‌బికె111' అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ సినిమా గ్లింప్స్‌ని విడుదల చేశారు. 'ఎంట్రీ ఆఫ్ ఆన్ ఎరా' పేరుతో విడుదలైన ఈ గ్లింప్స్‌లో బాలయ్య ఫైట్స్ చూసి అభిమానులు ఫిదా అవుతున్నారు.



ఎక్కడ పడితే అక్కడ కెమెరాలతో నా వెంటపడకండి..



సినీ సెలబ్రిటీలు ఎక్కడ పడితే అక్కడ, ఏ సమయంలో కనిపిస్తే ఆ సమయంలో కెమెరాలు పట్టుకుని ఫొటోలు తీస్తూ, వాటిని సోషల్ మీడియాలో పెట్టడం ఈ మధ్య బాగా ట్రెండ్ అయింది. ఎయిర్‌పోర్ట్, హోటల్స్, జిమ్, చివరకు వాళ్ల పర్సనల్ పనుల కోసం బయటకు వచ్చినా వదలకుండా ఫొటోగ్రాఫర్లు వెంటపడు తున్నారు. వారికి వ్యక్తిగత స్వేచ్ఛ లేకుండా ప్రవర్తిస్తూ.. ఇబ్బంది పెడుతున్నారు. అయితే కొందరు హీరోయిన్ల వెనకాల నుంచి బాడీ పార్ట్స్ చూపిస్తూ వీడియోలు తీయడం వంటివి చేస్తున్నారు. అయితే ఈ విషయంపై ఎంతోమంది తమ ఆవేదన వ్యక్తం చేస్తూ పోస్టులు పెట్టిన విషయం తెలిసిందే. తాజాగా ఇలాంటి సంఘటనే బాలీవుడ్ హాట్ బ్యూటీ మౌనీ రాయ్‌కు ఎదురైంది. దీంతో ఆమె తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కారు ఎక్కి వెళ్తున్నా సరే కెమెరాలతో రికార్డ్ చేయడానికి ప్రయత్నించడంతో, విసిగిపోయి ఫొటోలు తీయడం ఆపేయమని గట్టిగా చెప్పారు. మౌనీ రాయ్ ఇటీవల ముంబైలో మీడియా ప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఒక వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యింది. ఈవీడియో నెట్టింట పెద్ద చర్చకు దారితీసింది.ఇక ఈ గొడవపై మౌనీ రాయ్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో సంచలన పోస్ట్ పెట్టారు. ఆ తర్వాత దాన్ని డిలీట్ చేశారు. తన ఫొటోలు తీయమని తాను ఎప్పుడూ మీడియా వాళ్లను పిలవలేదని, ఇకపై కూడా తనను ఫాలో అవ్వద్దని ఆమె స్పష్టం చేశారు. మీడియా వాళ్లపై తనకు గౌరవం ఉందని, కానీ తన పర్సనల్ స్పేస్‌ను గౌరవించి తన జోలికి రావద్దని కోరారు. ఇక ముందెప్పుడైనా తాను కెమెరాలకు చిక్కినా.. అది తాను పిలిస్తే వచ్చింది కాదని జనాలు అర్థం చేసుకోవాలన్నారు. ఈ కెమెరా హడావిడి తనకు అస్సలు నచ్చడం లేదని, దయచేసి ఇక్కడితో ఆపేయాలంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

ఒకేసారి మూడు పాన్ ఇండియా సినిమాలు...



కన్నడ స్టార్ హీరో రిషబ్ శెట్టి 'కాంతార' సినిమాతో దేశవ్యాప్తంగా ఫుల్ పాపులారిటీ రాబట్టుకున్నారు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్లు సాధించి అప్పట్లో పెద్ద సెన్సేషన్ క్రియేట్ చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత వచ్చిన ప్రీక్వెల్ 'కాంతార: చాప్టర్ 1' కూడా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఈ సినిమాల్లో నటించడంతో పాటు స్వయంగా ఆయనే దర్శకత్వం వహించారు. ప్రస్తుతం ఓ మూడు పాన్ ఇండియా చిత్రాలతో ఫుల్‌బిజీబిజీగా గడుపుతున్నారు.

గోపీచంద్ మలినేని మాస్ కౌంటర్..!



నందమూరి బాలకృష్ణ, డైరెక్టర్ గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో రాబోతున్న భారీ ప్రాజెక్ట్ 'ఔఐ-111'. 'వీరసింహారెడ్డి' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ గ్యాంగ్‌స్టర్‌గా నటిస్తున్న ఈ సినిమాలో ఇప్పటికే లేడీ సూపర్ స్టార్ నయనతార మెయిన్ హీరోయిన్‌గా ఖరారైన సంగతి తెలిసిందే. తాజాగా, ఈ చిత్రంలో మరో యంగ్ బ్యూటీని ఎంపిక చేసుకున్నట్లు పలు పోస్టులు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. సెకండ్ పార్ట్ కోసం మరో హీరోయిన్ అవసరమని, ఆ పాత్ర కోసం డింపుల్ హయాతిని ఎంపిక చేసినట్లు టాక్. 'ఇంత హైప్ ఉన్న సినిమాను ఎలా చెడగొట్టాలో మేకర్స్‌ను చూసి నేర్చుకోవాలి.

శ్రీలీల నిర్ణయం చూసి ఆశ్చర్యపోతున్న అభిమానులు..



సినిమా ఇండస్ట్రీలో ఒక స్థాయికి చేరుకున్న తర్వాత ఏ సినిమా చేయాలనే దానికంటే, ఏ సినిమాను వదులుకోవాలనే నిర్ణయం కూడా చాలా కీలకమని సినీ విశ్లేషకులు తరచూ చెబుతుంటారు. సరైన నిర్ణయాలు తీసుకున్న హీరోయిన్లే ఎక్కువ కాలం స్టార్‌డమ్‌ను కొనసాగించగలరని వారి అభిప్రాయం. ఈ నేపథ్యంలో శ్రీలీల తీసుకున్న కొన్ని నిర్ణయాలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. ఇప్పటివరకు పలు చిత్రాల్లో నటించిన శ్రీలీలకు భారీ విజయాలు తక్కువే అయినప్పటికీ, ఆమెకు ఉన్న క్రేజ్, ఫ్యాన్ ఫాలోయింగ్ మాత్రం ఏమాత్రం తగ్గలేదు.

కొంతకాలం క్రితం అక్కినేని అఖిల్ హీరోగా తెరకెక్కిన 'లెనిన్' చిత్రంలో మొదట శ్రీలీలనే హీరోయిన్‌గా ప్రకటించారు. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన కూడా విడుదలైంది. అయితే డేట్స్ సర్దుబాటు చేయలేక ఆమె ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకుంది. అనంతరం భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా ఎంపికైంది. ఇటీవల విడుదలైన 'లెనిన్' బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకోవడంతో, శ్రీలీల ఆ సినిమాను వదులుకోవడం పెద్ద తప్పిదమని సోషల్ మీడియాలో పలువురు అభిప్రాయపడుతున్నారు. ఆ సినిమా చేసి ఉంటే ఆమె ఖాతాలో మరో భారీ విజయం చేరేదని అభిమానులు భావిస్తున్నారు. ఇదే సమయంలో శ్రీలీల మరో అవకాశాన్ని కూడా వదులుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అజిత్ కుమార్ హీరోగా రూపొందుతున్న ఓ చిత్రంలో ఆమెను హీరోయిన్‌గా తీసుకోవాలని భావించారని, అయితే డేట్స్ సమస్య కారణంగా ఆ ప్రాజెక్ట్‌ను కూడా వదులుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో ఆమె స్థానంలో కయాదు లోహర్‌ను ఎంపిక చేసినట్లు సమాచారం. ఈ వార్తల నేపథ్యంలో మరోసారి శ్రీలీల నిర్ణయాలపై అభిమానులు చర్చించుకుంటున్నారు. అయితే ఈ విషయాలపై అధికారిక ప్రకటన మాత్రం వెలువడలేదు. ఏదేమైనా హిట్లు, ఫ్లాప్‌లతో సంబంధం లేకుండా శ్రీలీల తన క్రేజ్‌ను మాత్రం అలాగే కొనసాగిస్తోంది.

సరికొత్తగా 'పీఆర్ షో'



రచయితగా, దర్శకుడిగా, హీరోగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రదీప్ రంగనాథన్ ఇప్పుడు నిర్మాతగా కొత్త ఇన్నింగ్స్ ప్రారంభిస్తున్నారు. 'పీఆర్ షో' పేరుతో తన సొంత నిర్మాణ సంస్థను ప్రారంభించారు. ఈ బ్యానర్‌లో తొలి సినిమాగా, డ్యూడ్ సినిమాలో ఆయనతో కలిసి నటించిన మమిత బైజు, దర్శకుడు అశ్వత్ మారిముత్తు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రంలో శివాజీ సొంటినేని, స్వాసిక, అనామిక మహి, లిజ్జీ ఆంటోని కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను స్టైలిష్ అనౌన్స్‌మెంట్ వీడియోతో అధికారికంగా ప్రకటించారు. ఇందులో నటీనటులు, టెక్నికల్ టీమ్‌ను ఆసక్తికరంగా పరిచయం చేశారు. ఈ సినిమాకు కథను ప్రదీప్ రంగనాథన్ అందించడంతో పాటు నిర్మాణ బాధ్యతలు కూడా చేపట్టారు. ఈ సినిమాకు స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలను ది ఆల్ఫా యూనిట్ పేరుతో పరిచయం చేసిన ఆరుగురు సభ్యుల బృందం నిర్వహిస్తోంది. ఇందులో విశాల్ టీఆర్, యష్ వి, నరేన్ సౌడా, చాణక్కియన్ ఆర్, ధనుష్ కుమార్, ఇళంపరితి ఉన్నారు. ఒకే సినిమాకు ఆరుగురు కలిసి దర్శకత్వం వహించడం ఈ ప్రాజెక్ట్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

'బేబీ 2' పై అప్డేట్ ఇచ్చిన ఎస్‌కేఎన్

తెలుగు సినిమా పరిశ్రమలో ప్రముఖ నిర్మాతగా గుర్తింపు పొందిన వారిలో ఎస్‌కేఎన్ ఒకరు. తాజాగా ఆయన నిర్మించిన 'చెన్నై లవ్ స్టోరీ' చిత్రంలో కిరణ్ అబ్బవరం హీరోగా, శ్రీ గౌరీ ప్రియ హీరోయిన్‌గా నటించారు. ఈ సినిమా జూలై 24న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్‌కేఎన్ పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా, "మీరు కొంతకాలం క్రితం నిర్మించిన 'బేబీ' సినిమా ఘన విజయం సాధించింది. ఆ చిత్రానికి సీక్వెల్ రూపొందించే ఆలోచన ఉందా?" అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు. దీనికి ఎస్‌కేఎన్ స్పందిస్తూ.. "'బేబీ' చిత్రానికి దర్శకత్వం వహించిన సాయి రాజేష్ వల్లే ఆ సినిమా అంతటి విజయాన్ని అందుకుంది. ఆ చిత్రానికి సంబంధించిన ప్రతి విషయంలోనూ ఆయనదే కీలక పాత్ర. సీక్వెల్ విషయంలో కూడా తుది నిర్ణయం పూర్తిగా సాయి రాజేష్‌దే. ఆయనకు సీక్వెల్ చేయాలనే ఆసక్తి ఉంటే తప్పకుండా చేస్తాం. లేదంటే చేయం. ప్రస్తుతం అయితే అలాంటి ఆలోచన ఏదీ లేదు" అని స్పష్టం చేశారు. కాగా కొంతకాలం క్రితం విడుదలైన 'బేబీ' చిత్రంలో ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్ ప్రధాన పాత్రల్లో నటించగా, వైష్ణవి చైతన్య కథానాయికగా మెప్పించింది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించి, భారీ వసూళ్లను రాబట్టింది.

వరుస ఆఫర్స్‌తో బిజీ బిజీగా ప్రీతీ ముకుందన్..



ఇటీవల విడుదలైన 'బ్లాస్ట్' మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న విషయం తెలిసిందే. ఇందులో నటుడు అర్జున్‌కు కుమార్తెగా కనిపించిన యంగ్ బ్యూటీ ప్రీతి ముకుందన్.. యాక్షన్ సీన్లలో అదరగొట్టి విమర్శకుల ప్రశంసలు అందుకుంది. అంతే కాకుండా.. తాజాగా వచ్చిన 'హృదయం మురళి'తో మరో హిట్ తన ఖాతాలో వేసుకున్న ఈ అమ్మడు.. ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉంది. అంతే కాకుండా.. టైమ్ షెడ్యూల్ సెట్ అవ్వకపోవడంతో అల్లు అర్జున్ నటిస్తున్న 'రాకా' చిత్రంలో వచ్చిన ఆఫర్‌ను సైతం రిజెక్ట్ చేసింది. ఇలా బ్యాక్ టు బ్యాక్ ఆఫర్స్‌తో మోస్ట్ వాంటెండ్ హీరోయిన్‌గా మారిపోయిన ప్రీతి ముకుందన్ తాజాగా మరో స్టార్ హీరో సినిమాలో చాన్స్ అందుకున్నట్లు టాక్. ప్రస్తుతం రాజ్ కుమార్ పెరియస్వామి దర్శకత్వంలో 'ఓం', వెట్రిమార్ దర్శకత్వంలో 'తమిళ మురుగన్' ప్రాజెక్టులతో బిజీగా ఉన్న తమిళ స్టార్ హీరో ధనుష్.. తన ఆ56 కోసం కూడా సిద్ధం అవుతున్నాడు. దర్శకుడు తమిళరసన్ పచ్చముత్తు తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో హీరోయిన్‌గా యంగ్ బ్యూటీని ప్రీతి ముకుందన్‌ను ఫిక్స్ చేశారట మేకర్స్. ఇప్పటికే కథ చర్చలు కూడా జరిగిపోగా.. దాదాపు ఫైనల్ అయినట్లు తెలుస్తుండగా త్వరలో దీనిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చే అవకాశం ఉంది.

Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com